APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక



అధికార లాంఛనాలతో
**సురవరం అంత్యక్రియలు** 2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 24- 08- 2025 | సంపుటి : 16 | సంచిక : 4 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి







# రైతుల బాధలు చెప్పతే తీరేవా?

## యూరియా కోసం తెలంగాణ కర్షకుల యాతన

- సహకార సంఘాలు, ఫర్టిలైజర్ షాపుల వద్ద అగచాట్లు
- క్యూలైన్లలో నిలబడలేక మహిళా రైతులు అవస్థలు
- నిన్న మహబూబాబాద్‌లో, నేడు పాలమూరులో
- రైతులు సొమ్మసిల్లి పడిపోయిన సంఘటనలు
- మాటలతోనే సరిపెడుతున్న అధికార, ప్రతిపక్ష నేతలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

దుక్కి దున్నినప్పటి నుంచి పంట ఇంటి కొచ్చేంత వరకు రైతన్నల పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. ప్రకృతి సహకరిస్తే ప్రభుత్వం సహకరించకపోవడం పట్ల అన్నదాతలు అనేక అవస్థలు పడుతున్నారు. రైతులు పంటను కాపాడుకునేందుకు అవసరమయ్యే ఎరువులకోసం పడిగాపులు కాస్తున్నారు. పలు జిల్లాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులో ఉంచకపోవడంతో అనుక్షణం ఎరువుల రాక కోసం పడిగాపులు కాస్తున్నారు. ముఖ్యంగా యూరియా ఎరువుల కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పంపిణీ కేంద్రాల వద్ద నిద్రాహారాలు మాని క్యూలైన్లో రోజంతా నిలబడుతున్నారు. అయినా యూరియా దొరుకుతుందన్న నమ్మకం రైతులకు కలగడం లేదు. మహిళా రైతుల సైతం పనులన్నీ మానుకొని యూరియా కోసం గంటల తరబడి వేచి చూడడం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చూస్తున్నామని వాపోతున్నారు. ఇకపోతే యూరియాపై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం రైతుల ప్రాణాల మీదకుతెస్తున్నది. రాత్రనక, పొద్దనక యూరియా సోకం ఆగ్రోసెంటర్ల వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్న అన్నదాతలు అనారోగ్యానికి గురవుతున్నారు. శనివారం ఉదయం మహబూబ్‌నగర్ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం వద్దకు యూరియా కోసం పెద్ద సంఖ్యలో

మిగతా 2వ పేజీలో..

### యూరియా కొరతపై కేంద్ర, రాష్ట్రాల హైడ్రామా



- రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం
- మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

2 లో..

### తక్షణం యూరియా సరఫరా చేయండి

- ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓతో తుమ్మల



2 లో..

## ఆ పదిమందిపై కారుమబ్బులు!



- ఆ ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు
- వివరణ కోరిన శాసనసభ సభాపతి
- పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పిరాయింపు ఆరోపణలు
- సుప్రీం సూచనలతో తాఖీదులు
- స్పీకర్ నోటీసులపై సర్వత్రా ఉత్కంఠ
- ఏం జరుగుతుందో అని చర్చ
- ఉప ఎన్నికలపై బిఆర్ఎస్ ఆశలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

సుప్రీం కోర్టు తీర్పును గౌరవించి బీఆర్ఎస్ ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని స్పీకర్ నిర్ణయించుకున్న క్రమంలో ఏం జరగబోతుందన్న చర్చ సాగుతోంది. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని అంతా ఉత్కంఠగా చూస్తున్నారు. ముఖ్యంగా విపక్ష బిఆర్ఎస్ ఈ విషయంలో ఆసక్తిగా ఉంది. ఎలాంటి నిర్ణయం రాబోతందు న్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఉప ఎన్నికలు రావఆలని కూడా బిఆర్ఎస్ కోరుకుంటోంది. సుప్రీం తీర్పు ఆధారంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. అయితే మిగిలిన మరో ఐదుగురికి

మిగతా 2వ పేజీలో..

**టెక్నికల్‌గా బిఆర్ఎస్‌లోనే ఉన్నా**
- గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

## హైదరాబాద్‌లో ఓపెన్ చేయండి!

- ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ అల్ట్‌మన్‌కి కెటిఆర్ ఆఫర్
- హైదరాబాద్ ఓ మంచి డెస్టినేషన్ అని సూచన



**హైదరాబాద్- నీలగిరివార్త :**

ఓపెన్ ఏఐ తన కార్యకలాపాలను హైదరాబాద్‌లో ప్రారంభించాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా కోరారు. ఇటీవల ఆ కంపెనీ సీఈవో శామ్ అల్ట్‌మన్ భారత్‌లో కార్యాలయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. సెప్టెంబర్‌లో ఇక్కడ పర్యటిస్తామన్నారు. ఈక్రమంలో కేటీఆర్ ఆయనకు స్వాగతం పలికారు. భారత్‌కు హైదరాబాద్‌ను గేట్‌వేగా అభివర్ణించారు. ఓపెన్ ఏఐ లాంటి సంస్థలకు ఆదర్శవంతమైన కేంద్రమని

మిగతా 2వ పేజీలో..

**సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి** 2 లో..
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కెటిఆర్ లేఖ

## ఓట్ చోర్ ఆందోళన మూర్ఖత్వం

- అలా అయితే తెలంగాణలో ఎలా గెలిచారు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్- నీలగిరివార్త :**

బిహార్ ఎన్నికల్లో మంచి వాతావరణం ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, ఆర్జేడీకి ఒక ఎజెండా అంటూ ఏమీ లేదని విమర్శించారు. రాహుల్‌గాంధీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. ఆయన ఎందుకు ఆందోళన చేస్తున్నారో తెలియరకాంగ్రెస్ వారే గదరగోళానికి గురవుతున్నారని అన్నారు. ఓట్ చోరీ అయితే తెలంగాణ, కర్నాటకల్లో ఎలా విజయం సాధించారని అన్నారు. బిహార్‌లో ఇల్లీగల్ ఓట్లు- ఎక్కువ

మిగతా 2వ పేజీలో..

## మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి



- పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్
- ట్రంప్ సుంకాలపై జైశంకర్ వ్యాఖ్యలు
- ఢిల్లీ సదస్సులో పాల్గొన్న జైశంకర్

2 లో..

## సల్వాజుడుంపై అది సుప్రీం తీర్పు

2 లో..



- దానిని హోంమంత్రి చదివితే బాగుంటుంది
- ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి
- అమిత్‌షా వ్యాఖ్యలపై కౌంటర్ అటాక్

## నిత్యపెళ్లి కొడుకు ఆ కానిస్టేబుల్

2 లో..



- వరుసగా ఐదు పెళ్లిళ్లు చేసుకున్న ఘనుడు
- ఓ మైనర్ బాలిక ఉండడంతో బయటపడ్డ వ్యవహారం
- పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసిన పోలీసులు

## స్థానిక ఎన్నికలకు ముందే పదవులు పందేరం

- పిసిసి కోర్ కమిటీలో నేతల అభిప్రాయం
- స్థానిక ఎన్నికల వ్యూహంపై పీసీసీ కోర్‌కమిటీ

**హైదరాబాద్- నీలగిరివార్త :**

స్థానిక ఎన్నికలకు ముందే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సిఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు సూచించారు. దీంతో కార్యకర్తల్లో భరోసా వస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ కోర్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్



పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు పాల్గొని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా

మిగతా 2వ పేజీలో..

## 5 లక్షలతో ఇల్లు అసాధ్యం

- కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి
- మంత్రి పొంగులేటితో ఈటెల భేటీ
- మల్కాజిగిరి సమస్యలపై చర్చ

**హైదరాబాద్- నీలగిరివార్త :**

బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ. 5



లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ. 12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని ఈటెల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల

మిగతా 2వ పేజీలో..

## వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేయాలి





- రాష్ట్రం అభివృద్ధికి వారే అడ్డు
- ప్రతిపక్ష పాత్ర దక్కకపోవడంతో విషం చిమ్ముతున్నారు
- స్వర్ణాంధ్ర సాధనలో ప్రజలు భాగస్వాములు కావాలి
- పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో సిఎం చంద్రబాబు

**కాకినాడ- నీలగిరివార్త :**

వదల బొమ్మాళీ అంటున్న వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని సిఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రం బాగు కోసం కూడా పది తరాల ముందు ఆలోచించాలన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం దక్కకపోవడంతో, అందుకే బయట విషం చిమ్ముతున్నారు. కారు కింద సొంత కార్యకర్త పడినా పట్టించుకోరు. నెల్లూరు వెళ్లి మార్ఫింగ్ ఫొటోలతో ప్రచారం

మిగతా 2వ పేజీలో..



## హైడ్రాతో తగ్గిన ఆక్రమణలు

- దేశంలో ఎక్కడా ఇలాంటి సంస్థ లేదు
- నాలాలను రక్షించడంతో పాటు ఆక్రమణలు తొలగిస్తున్నాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

2 లో..

## బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి..

- అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు
- వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

**హైదరాబాద్- నీలగిరివార్త :**

ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి.. పక్కాగా ప్లాన్ చేసి.. ఎనిమిదేండ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు-సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇవాళ వెల్లడించారు. అయితే సహస్ర హత్యకు కారణమైన బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. ఇక ఆ బ్యాట్‌పై రెడ్‌కలర్ గుర్తులో ఎంఆర్





ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో

మిగతా 2వ పేజీలో..

**సహస్ర తల్లిదండ్రుల ఆందోళన** 2 లో..
కేసును తప్పదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం

# యూరియా కొరతపై కేంద్ర, రాష్ట్రాల హైడ్రామా

- రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం
- మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్- నీలగిరివార్త :** రైతు ప్రయోజనాలు పక్కన బెట్టి, ఎరువుల కొరత విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హైడ్రామాకు తెరతీసాయని మాజీమంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. యూరియా కొరత తీర్చడంపై దృష్టి పెట్టడం మానేసి, తమ తప్పులేదన్నట్లు చేతులు దులుపుకోవడం సిగ్గుచేటన్నారు. దేశంలో యూరియా కొరత లేదని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కేంద్రం ఇవ్వడం లేదంటున్నారు. వీరిద్దరిలో ఎవరు నిజం? ఎవరు అబద్ధం? ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమా? లేక రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమా' అని నిలదీసారు. దేశవ్యాప్తంగా 143 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాఅవసరమైతే, అందుబాటులో 183 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్నాయని, ఇప్పటికే 155 లక్షల మెట్రిక్ టన్నులు విక్రయించామని కేంద్రం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసారు. ఇదే విధంగా, ఉఆ 45 లక్షల టన్నుల అవసరానికి 49 లక్షల టన్నులు అందుబాటులో ఉన్నాయని, 58 లక్షల టన్నుల అవసరానికి 97 లక్షల టన్నులు అందుబాటులో ఉన్నాయని కేంద్రం తెలిపిందని తెలిపినట్లు- గుర్తు చేసారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు నిజమైతే, రైతులకు ఎరువులు అందించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వమే తప్పిదానికి బాధ్యత వహించాలన్నారు. దేశం మొత్తంలో ఎరువుల కొరత లేకపోయినా, తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు పడుతుండటం రేవంత్ సర్కారు నిర్లక్ష్యాన్ని చూపుతుందని విమర్శించారు. రైతులను మోసం చేయడం మానేసి, తక్షణమే అవసరమైన ఎరువులు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.



# సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

- రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయండి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కెటిఆర్ లేఖ

**హైదరాబాద్- నీలగిరివార్త :** సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్‌లూమ్ కార్మికులపై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీచేసి, వారికి రావాల్సిన రూ.101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీ-ఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్‌తో సిరిసిల్ల నేతన్నలకు చేతి నిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగిఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ.35.48 కోట్లు- బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కేటీఆర్ తెలిపారు. టీ-జీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.



# స్థానిక ఎన్నికలకు మందే పదవులు పందేరం

మొదటిపేజీ తరువాయి..

అనుసరించాల్సిన వ్యూహ ప్రతివ్యూహాలపై చర్చించారు. కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 30వ తేదీ లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావించింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు ఎలా అనే అంశంపై సమావేశంలో చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ముగ్గురు మంత్రులకు ఆ నియోజకవర్గ ఉప ఎన్నిక వ్యవహారాన్నీ అప్పగించినందున పార్టీ పరంగా బలోపేతమయ్యేందుకు ముమ్మరంగా కసరత్తు కొనసాగుతున్నట్లు- సభ్యుల దృష్టికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తీసుకొచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఉన్న ఫిర్యాదులను స్పీకర్ పరిశీలించారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీ-సులు ఇచ్చిన స్పీకర్ మిగిలిన వాళ్లకు కూడా ఒకటి రెండు రోజులు ఇచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ముందుకు వెళ్లాలి అన్న అంశంపై చర్చించినట్లు- సమాచారం.

# మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి

ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న జైశంకర్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు- వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్లు- ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ -టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్-అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు- కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు' అని జైశంకర్ పేర్కొన్నారు.



# 5 లక్షలతో ఇల్లు అసాధ్యం

మొదటిపేజీ తరువాయి..

రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమంట్ పక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు. అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటు-ందని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిఫెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60-80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదని అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో ఉఈ సమావేశం ఏర్పాటు- చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించకపోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు.

# బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి..

మొదటిపేజీ తరువాయి..

ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు- నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీకరించేందుకు నిందితుడు.. రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు- పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహ్రస హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారిం చామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు- అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30-8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిందన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని ఓటీటీలో క్రైమ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థ్రిల్లర్ మూవీలు చూడ్డాం అలవాటు- చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు.

## తక్షణం యూరియా సరఫరా చేయండి

ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్‌తో తుమ్మల



**హైదరాబాద్- నీలగిరివార్త :** రాష్ట్రానికి ఆర్ఎఫ్‌సిఎల్‌నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రి తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు.

## అధికార లాంఛనాలతో సురవరం అంత్యక్రియలు

అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్- నీలగిరివార్త :** సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరపాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఈ ఆదేశాలను అమలు చేయాలని దానికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సిఎస్‌ను సిఎం రేవంత్ ఆదేశించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం సుధాకర్ రెడ్డి గచ్చిబౌలి కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. నేడు మధ్యాహ్నం సురవరం భౌతికకాయానికి అధికారం లాంఛనాలతో గౌరవ సూచకంగా అధికారులు నివాళ్లు అర్పించనున్నారు.

## నిత్యపెళ్లి కొడుకు ఆ కానిస్టేబుల్

పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసిన పోలీసులు

**సూర్యాపేట- నీలగిరివార్త :** సూర్యాపేట జిల్లాలో నిత్య పెళ్లికొడుకుగా చలామణి అవుతున్నకానిస్టేబుల్ కృష్ణంరాజుపై సూర్యాపేట గ్రామీణ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నడిగూడెం పీఎస్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అతడు వరుసగా నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడని, అందులో మూడో వివాహం ఏడాది క్రితం సూర్యాపేట మండలానికి చెందిన పదోతరగతి బాలికతో జరిగినట్లు ఇటీవల వెలుగు చూసింది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ నరసింహ స్పందించి వారం రోజుల క్రితం కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. అతడి వృత్తి కానిస్టేబుల్ కానీ, మరోవైపు అతడో నిత్య పెళ్లి కొడుకు. ఓ మైనర్ అమ్మాయితో పాటు నలుగురిని పెళ్లి చేసుకున్న అతను మరో పెళ్లికి సిద్ధమయ్యాడు. దీంతో అతనిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు.

## హైడ్రా రాకతో తగ్గిన ఆక్రమణలు

హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్‌లో వరదలు, మురుగునీటి సమస్యలు, చెరువుల కబ్జాలు, పర్యావరణ సమస్యలు వంటి క్లిష్ట అంశాల పరిష్కారానికి ఒక ప్రత్యేక సంస్థ అవసరమని భావించిన ప్రభుత్వం, గత ఏడాది జూలైలో హైడ్రా అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసింది. కమిషనర్ ఏవీ రంగనాథ్ మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ సంస్థ పనితీరు, భవిష్యత్ దిశపై కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడా లేదు. ఇది కొత్త ప్రోగ్రామ్, కాబట్టి ఇంకా చాలా తెలుసుకోవాల్సి ఉంది. సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ, మేము బాగానే పనులు చేస్తున్నాం. తప్పులు జరిగితే వాటిని సమీక్షించుకుంటాం అన్నారు. హైడ్రా ఏర్పాటు- తర్వాత ప్రభుత్వమే జిహెచ్‌ఎంసి యాక్ట్‌లో మార్పులు చేసి సంబంధిత అధికారాలు కల్పించిందని కమిషనర్ తెలిపారు.

## సల్వాజుడుంపై అది సుప్రీం తీర్పు

ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

**న్యూఢిల్లీ - నీలగిరివార్త :** సల్వా జుడుం తీర్పుపై కేంద్రహోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి స్పందిస్తూ అది తాను ఇచ్చినది కాదని, సుప్రీం కోర్టు తీర్పు అని స్పష్టం చేశారు. కేంద్ర హోంమంత్రితో ఈ విషయంపై నేరుగా చర్చకు దిగాలని అనుకోవడం లేదు. గతంలో ఆ తీర్పు నేనే రాశాను. కానీ, అది నా తీర్పు కాదు.. సుప్రీం కోర్టు ఇచ్చినది. 40 పేజీల ఆ తీర్పును అమిత్ షా చదవాలని ఆశిస్తున్నా. ఒకవేళ అది చదివి ఉంటే ఆవ్యాఖ్యలు చేసి ఉండేవారు కాదు. ఇదే నేను చెప్పదలచుకున్నా. ఇంతటితో ఈ చర్చను ఆపేద్దాం అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్యంలో లోటు కనిపిస్తోందని, రాజ్యాంగం కూడా సవాళ్లు ఎదుర్కొంటోందని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

## సహస్ర తల్లిదండ్రుల ఆందోళనతో ఉద్రిక్తత

కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం

**హైదరాబాద్- నీలగిరివార్త :** కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో పదేళ్ల బాలిక సహస్ర హత్య కేసును పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె తల్లిదండ్రులు ఆరోపించారు. నిందితుడు మైనర్ అని చెప్పి కఠిన శిక్ష నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. క్రికెట్ బ్యాట్ కోసం వచ్చి చంపాడని చెప్పడం సరికాదన్నారు. ఈ క్రమంలోనే కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌ముందు జాతీయ రహదారిపై బాలిక తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. తమ కుమార్తెను హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అతడిని ఎన్‌కౌంటర్ చేయాలని నినాదాలు చేశారు. బాధితుల ఆందోళనతో కూకట్‌పల్లి పీఎస్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది.

## టెక్నికల్‌గా బిఆర్ఎస్‌లోనే ఉన్నా

గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల - నీలగిరివార్త :** టెక్నికల్‌గా తానింకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీస్‌లపై గద్వాల ఎమ్మెల్యే స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారని చెప్పారు. నోటీసుపై న్యాయనిపుణులతో మాట్లాడి వివరణ ఇస్తానని తెలిపారు. తాను అసలు పార్టీ మారలేదని, టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని వెల్లడించారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని చెప్పారు. ఇప్పటికీ తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు.

## వైకాపాని పూర్తిగా భూస్థాపితం చేయాలి

మొదటిపేజీ తరువాయి..

చేశారు. అమరావతి మునిగిపోయిందని వైకాపా దుష్ప్రచారం చేస్తోంది. అమరావతికి నిధులు ఇవ్వొద్దని అందరికీ లేఖలు రాశారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా అమరావతిని తయారు చేస్తాం. అమరావతి, విశాఖ, తిరుపతిని మహానగరాలుగా మారుస్తాం అన్నారు పెట్టుబడులు పెట్టేందుకు వస్తే ఎవరైనా ఆహ్వానిస్తారు. వైకాపా నేతలు మాత్రం పెట్టుబడిదారులను బెదిరిస్తారు. వైకాపా హయాంలో నకిలీ వ్యక్తులకు దివ్యాంగుల పింఛన్లు ఇచ్చారు. పింఛన్లు అర్హులకే అందాలి.. అనర్హులకు కాదు. రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతీసేలా విషప్రచారం చేస్తున్నారు. మనది విజన్ రాజకీయం.. వాళ్లది క్రిమినల్ రాజకీయం అని చంద్రబాబు వైకాపా తీరుపై మండిపడ్డారు.

## రైతుల బాధలు చెప్పతే తీరేవా?

మొదటిపేజీ తరువాయి..

రైతులు తరలివచ్చారు. ఈ క్రమంలో ఓ రైతుకు ఫిట్స్ రావడంతో పడిపోయారు. ఆ సమయంలో అక్కడే ఉన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. స్వయంగా ఆ రైతును అంబులెన్స్‌లోకి ఎక్కించారు.

## హైదరాబాద్‌లో ఓపెన్ చేయండి!

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. తన కార్యకలాపాలు ప్రారంభించడానికి హైదరాబాద్‌లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ నుంచి భారతదేశ కార్యకలాపాలను ప్రారంభించాలని ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్ మన్‌కి ఆయన విజ్ఞప్తి చేశారు. భారత దేశంలో త్వరలో కార్యాలయం ఏర్పాటు చేస్తామని చెప్పిన సామ్ ఆల్ట్‌మన్‌కి హైదరాబాద్ నుంచి కంపెనీ కార్యకలాపాలు ఏర్పాటు చేయాలని ఎక్స్ వేదికగా కేటీఆర్ కోరారు. వచ్చేనెల భారత్‌లో పర్యటిస్తున్నానని తెలిపిన సామ్ ఆల్ట్‌మన్‌కి హైదరాబాద్ నగరానికి కేటీఆర్ స్వాగతం పలికారు. హైదరాబాద్‌ను భారతదేశానికి సరైన ప్రవేశ ద్వారంగా, అలాంటి సంస్థలకు ఆదర్శవంతమైన కేంద్రంగా అభివర్ణించారు. ఈ నగరం భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను కలిగి ఉందని, తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ వంటివి ఉన్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ ఇప్పటికే మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, మెటా, ఆపిల్, క్వాల్‌కామ్‌లాంటి అనేక గ్లోబల్‌టెక్ దిగ్గజాలకు కేంద్రంగా మారిందని, ఇక్కడ సాంకేతిక, స్టార్టప్ రంగాలలో అపారమైన ప్రతిభ ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఓట్ చోర్ ఆందోళన మూర్ఖత్వం

మొదటిపేజీ తరువాయి..

ఉన్నాయి. హైదరాబాద్‌లో డబుల్ ఓట్లు ఉన్నాయి.. ఇది దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో కాంగ్రెస్ ఎలాగెలిచింది.. దొంగ ఓట్లతోనా? తీవ్రమైన నేరాల్లో ఉన్న సీఎం, మంత్రులు, కేంద్ర మంత్రులు రాజీనామా చేయాల్సిందే. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరగాల్సిందే. గతంలో దీనిపై కాంగ్రెస్ లేఖరాసింది. ఇప్పుడు మౌనంగా ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు వాడుతున్న భాష పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను సైంధవుడు అని అన్నారని ఆయన తెలిపారు. తాను ఆర్ఎస్ఎస్ స్క్రిప్ట్ చదువుతున్నానని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించడాన్ని ఆయన ప్రస్తావిస్తూ తాను ఆంఎస్ఎస్ కాబట్టి చదువుతానని అన్నారు. ఇది తెలంగాణ భాష కాదన్నారు.

## ఆ పదిమందిపై కారుమబ్బులు!

మొదటిపేజీ తరువాయి..

కూడా త్వరలో నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫిరాయింపుల కేసు విచారణకు సంబంధించి నిర్దేశిత సమయాన్ని ఆ నోటీసుల్లో పేర్కొనలేదని సమాచారం. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు నిర్దేశించిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ ప్రసాద్‌కుమార్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడతారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

తెలుగు దినపత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

ఆదివారం
24.08.2025



## ఆర్య వైశ్య సభ్యులకు సన్మానం

**తాండూరు, ఆగస్టు 23 :**

ఆర్య వైశ్య సభ్యులకు నగరేశ్వర స్వామి పాలక మండలి ఘన సన్మానం చేశారు. హిందూ ఉత్సవ కేంద్ర కమిటీ , తాండూరు స్టోన్ మర్చంట్ ఎన్నికైన వైశ్య సభ్యులకు నగరేశ్వర స్వామి పాలక మండలి మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ స్వప్న పరిమల్, కుంచం మురళీ, ఖడ్గం వీరేందర్, రమేష్, శ్రీనివాస్, చెన్నారం అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## కెవిపియస్ పోరాటం తో అంబేద్కర్ గారి చిత్రపటానికి పాలభిషేకం చేసిన మోర్గి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్

**- క్షమాపణలు కాదు చర్యలు తీసుకోవాలి**

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 23:**



కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు నారాయణఖేడ్:నాగల్ గిద్ద మండలం మోర్గి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సువర్ణ గారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి అవమానం చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని కెవిపియస్,డివైయఫ్ఐ సంఘంలు పోరాటలు చేయడం జరిగింది.స్థానిక ప్రిన్సిపల్ చిత్రపటాన్ని మళ్లీ ఏర్పాటు చేసి క్షమాపణ కోరుతూ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించడం జరంగింది. ఈ సందర్భంగా కె ప్రజల్లో ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు మాట్లాడుతూ ఎవరు ఏ స్థాయి వ్యక్తులైన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ గారి పట్ల వివక్షతలు చూయిస్తే చాలా తీవ్రమైన పరిమాణాలు ఎదుర్కోవలసి వస్తుందన్ని ఆయన అన్నారు. తప్పుచేసి క్షమాపణ చెప్పడం కాదు ఎవరైనా తప్పు చేస్తే కఠినమైన చర్యలు తప్పవని పై అధికారులు స్పందించి ఇప్పటికైనా ప్రిన్సిపల్ పైన కఠినమైన చర్య చేపట్టాలని డిమాండ్ చేశారు లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు

## సిరిజాం లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

స్వచ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సిరిజాం సచివాలయ పరిధిలోర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది ముందుగా పరిసరాల పరిశుభ్రత పరిచి అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి పొడి చెత్త ఎప్పటికప్పుడు వేరువేరుగా చేసి పంచాయతీ సిబ్బందికి అప్పగించాలని, ఇంటి పరిసరాల్లో వీధుల్లో నీళ్లు లేకుండా చూడాలని, ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎన్ఎం సుగుణకుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## సమస్యల పరిష్కారంలో చిరునవ్వే ఆయుధంగా ప్రజల మనసు గెలుచుకున్న ఎస్సై

- సమస్యతో వచ్చిన బాధితుల గోడును శ్రద్ధతో వినడం
- స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను అర్థం చేసుకోవడం
- పోలీస్ స్టేషన్ అంటే భయపడే స్థలం కాదు ప్రజలకు అండగా నిలిచే స్థలం
- ఎంతటి సమస్యను అయినా తన చిరునవ్వుతో పలకరిస్తూ క్షణాల్లో తేల్చేయడంలో దిట్ట
- సమస్య పెద్దదా చిన్నదా కాకుండా కచ్చితంగా న్యాయం జరగాలి అని తపన
- ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం దానికి చిరునవ్వు నిజాయితీ కారణం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 23**




తన వద్దకు సమస్యతో వచ్చిన బాధితులు ఎంతటి ఆవేదనతో ఉన్న చిరునవ్వుతో వారిని ఆదరిస్తూ వారి సమస్యలను తేలికగా పరిష్కరించడంలో దిట్టగా నిలుస్తున్నారు స్థానిక ఎస్సై అతను మరెవరో కాదండోయ్ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై ఎ ప్రవీణ్ కుమార్ పోలీస్ స్టేషన్ అంటే ప్రజలు వెళ్లడానికి భయపడే స్థలం కానీ ఈ ఎస్సై వల్ల ఆ వాతావరణం పూర్తిగా మారిపోయింది స్టేషన్లో అడుగుపెట్టగానే ఆయన స్నేహ పూర్వక ఆత్మీయతతో పలకరించడం బాధని శ్రద్ధగా వినడం వెంటనే తగిన చర్యలు తీసుకోవడం వంటి విధానాలతో ప్రజలకు నిజమైన న్యాయం అందుతుంది గ్రామంలో ఎవరైనా చిన్నా పెద్దా సమస్యతో ఆయన వద్దకు వెళ్లిన తక్షణమే స్పందించడం సమస్యను పరిష్కరించడం వల్ల ప్రజల్లో నమ్మకం పెరిగింది ఇకపై స్టేషన్ అంటే భయం కాదు ఆశ్రయం అనే భావన కలుగుతుందని మండలంలోని స్థానికులు చెబుతున్నారు బాధతో నిరాశతో వచ్చిన బాధితులను చూసి మొదట ఆయన కనబరిచే చిరునవ్వే ఒక ఔషధంగా మారుతుంది సమస్య పెద్దదా చిన్నదా అనేది నాకు సంబంధం లేదు న్యాయం జరగాలి నాకు అదే ముఖ్యం అని ఎస్సై తరచుగా చెప్పే మాటలు అందుకే ఆయన దగ్గరికి వచ్చే ప్రతి ఒక్కరికి ఆత్మస్థైర్యం కలుగుతుంది గ్రామాల్లో తగువులు కుటుంబ కలహాలు రోడ్డు ప్రమాదాలు ఆస్తి వివాదాలు ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించి చట్టబద్ధంగా పరిష్కరించడం ఆయన ప్రత్యేకత స్థానిక ప్రజలు చెబుతున్న మాటల్లోనే ఆయన వ్యక్తిత్వం కనిపిస్తుంది మా సమస్య తో పోలీస్ స్టేషన్ కి వెళ్ళినప్పుడు ఆయన కనపరిచిన ఆత్మీయత మాకు ఆశ కలిగించింది ఇకపై పోలీస్ స్టేషన్ అనగానే భయపడాల్సిన అవసరం లేదనిపించింది ఇలా తన సహనంతో చిరునవ్వుతో నిజాయితీతో ప్రజలకు అండగా నిలుస్తూ ఈ ఎస్సై ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటున్నాడు

## కోట్ల విలువగల ప్రభుత్వ స్థలంపై నిర్లక్ష్యమేలా!?

మీకు నచ్చింది రాసుకోండి.. వివరణ ఇవ్వను అంటున్న తహసిల్దార్???

రెవెన్యూ అధికారులకు తెలిసినా స్పందించని వైనం!???

వ్యాపారస్తులకు కాసులు కురిపిస్తున్న ఇటుక బట్టీ!?!!

తహసిల్దార్ మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి!???

**బుచ్చయ్య పేట నీలగిరి వార్త ఉత్తరాంధ్ర బ్యూరో**

కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని దర్జాగా ఆక్రమించి ఇటుకబట్టి నిర్వహిస్తూ లక్షది రూపాయలు ఆర్జిస్తున్న అధికారులు మీనా మీసాలు లెక్కించడంపై పలు అనుమానాలు తావిస్తున్నాయి. ప్రభుత్వ స్థలంలో ఇటుక బట్టి అంటూ నీలగిరి వార్త దినపత్రికలో శుక్రవారం కథనం ప్రచరితమైన సంగతి విధితమే. ఈ విషయమై తహసిల్దార్ లక్ష్మి ని వివరణ కోరెందుకు విలేకరుల బృందం వెళ్ళగా మీకు సమాధానం చెప్పను, వాయిస్ ఇవ్వను, మీకు నచ్చింది మీరు రాసుకోండి అని చెప్పడం వెనుక ఆంతర్యం అంత చిక్కడం లేదు. బుచ్చయ్య పేట మండలంలోని రాజం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 328/2 గల ప్రభుత్వ భూమి సుమారు నాలుగు ఎకరాలు ఆక్రమించి ఇటుక బట్టి ఏర్పాటు చేసి ఇటుకలు విక్రయిస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్న వైనం ఈ ప్రాంతీయులకు విధితమే. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఇటుకబట్టి నిర్వహించడమే కాకుండా ఎటువంటి అనుమతులు లేకుండా సమీప చెరువుల నుండి జెసిబి ఇలా సహకారంతో టాక్టర్లపై మట్టి తరలించి ఇటుక వ్యాపారం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రజలు గగోలెత్తుతున్న సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం గమనార్హం. అయితే ఇదే విషయమై ఈ ప్రాంతంలో నెలకొన్న ఇటుక బట్టి సమస్య పలువురు పలుమార్లు తహసిల్దార్ కు వినతి పత్రాలు అందించిన ఆమె స్పందించకపోవడం చూస్తుంటే అక్రమార్కులకు, ఇటుక బట్టి వ్యాపారస్తులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వాస్తవం అనక తప్పదు. అక్రమంగా వ్యాపారం చేస్తూ ప్రభుత్వ స్థలం కబ్జా చేసిన అక్రమార్కులు రెవెన్యూ సిబ్బందికి మామూలు అందిస్తున్నారని, రాజకీయ నేతలతో ఫోన్లో చేస్తున్నారని, అందుకే రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని ఆరోపణలు బాగాకంగా వినిపిస్తున్నాయి. ఈ సమస్యపై కథనాలు ప్రచురితం అయిన అనంతరం శుక్రవారం విలేకరుల బృందం తహసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి తహసిల్దార్ లక్ష్మి నీ కలిసి సమస్యపై వివరణ కావాలని వాయిస్ ఇవ్వాలని అడగ్గా వాయిస్ ఇవ్వను, వాయిస్ ఇవ్వాల్సిన పనిలేదు మీకు నచ్చింది మీరు రాసుకోండి అని చెప్పడం గమనార్హం. ప్రభుత్వ ఆస్తుల కాపాడాల్సిన ఒక మండల తహసిల్దార్ అక్రమార్కుల తో చేతులు కలిపి విలువైన భూములు ఆక్రమణకు గురవుతున్న స్పందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై వివరణ కోరెందుకు అనకాపల్లి ఆర్డీవోకు విలేకరుల బృందం పలుమార్లు ఫోన్లో చేసిన ఆర్డీవో సైతం స్పందించలేదు. ఎప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా ఏర్పాటు చేసిన ఇటుక బట్టి నిర్వాహకులపై చర్య తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.



### ప్రభుత్వ స్థలంలో ఇటుకుల బట్టి!

దర్జాగా వ్యాపారం?!

అయినా స్పందించని యంత్రాంగం!??

సర్వే నెంబర్ 328/2 లో ఇటుకుల బట్టి ఏర్పాటుచేసిన అక్రమార్కులు!??

ముడుపులతో ముడుచుకుపోతున్న రెవెన్యూ సిబ్బంది???

**బుచ్చయ్య పేట: నీలగిరి వార్త ఉత్తరాంధ్ర బ్యూరో**

పేదలకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని లీజుకు తీసుకొని పక్కనే విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఇటుకల బట్టి ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్న సంబంధిత రెవెన్యూ అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోతూ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పేదలకు సాగు చేసుకుని జీవించాలని ప్రభుత్వం డిఫారం పట్టా భూములను ఇస్తుంది, వాస్తవంగా పట్టా పొందిన వ్యక్తి సాగు చేసుకుని జీవించాలి తప్ప క్రయవిక్రయాలు జరపరాదు, అదే కాకుండా వాణిజ్యపరంగా ఉపయోగించరాదని నిర్దిష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో లీజు పేరుతో తీసుకొని వాణిజ్యానికి ఉపయోగిస్తూ కోట్లు గడిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు.అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం రాజాం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 328/2 లో గల కేబి రోడ్డు పక్కనే సుమారుగా 20 ఎకరాలు గడ్డ పోరంబోకు భూమి కలదు. రోడ్డు పక్కనే అవడం వల్ల ఇక్కడ ఎకరం సుమారు కోటి రూపాయలకు పైనే పలుకుతోంది.ఈ 20 ఎకరాలలో సుమారుగా 4 ఎకరాలు గత 2 సంవత్సరాలుగా గెడ్డ పోరంబోకు భూమిని నడిపిస్తున్నారు. చుట్టుపక్కల ఉన్న చెరువుల నుంచి మట్టిని జెసిబి లతో తీసి ట్రాక్టర్ల సాయంతో సేకరించి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా రాత్రిపూట ఈ మట్టిని పోగుచేసి ఇటుకుల బట్టిని నడిపిస్తున్నారన్నది జగమెరిగిన సత్యం. ఈ సమస్యపై పలుమార్లు రెవెన్యూ అధికారులు దృష్టిలో పెట్టిన, ఫిర్యాదులు వచ్చిన వెంటనే రెవెన్యూ సిబ్బంది హుటాహుటిన అక్కడ వాలిపోయి ప్రభుత్వ బోర్డులు పెడుతు హడావిడి చేస్తున్నారని, మరలా రెండు, మూడు రోజుల తర్వాత యధావిధిగా ఎక్కడ పనులు అక్కడ జరిగి పోతు న్నాయనే ఆరోపణలు అధికంగా విని పిస్తు న్నాయి. ఈ ప్రాంతానికి కలెక్టర్ వచ్చినప్పుడు ముందుగా బట్టి వారికి సమాచారం రెవెన్యూ వారే తెలియ జేస్తున్నారని, పలువురు అభిప్రాయాలు వ్యక్త పరు స్తున్నారు. ప్రతినెల రెవెన్యూ కార్యాలయానికి, రెవెన్యూ సిబ్బందికి ముడుపులు అధికంగానే అందుతున్నాయని గుసగుసలు లేకపోలేదు.ప్రభుత్వ భూమి ఖాళీగా ఉంటే ఏమొస్తుంది బట్టి నిర్వహిస్తే నెల నెల ముడుపులు వస్తున్నాయని రెవెన్యూ సిబ్బంది భావిస్తూ బట్టి పై చర్యలు తీసుకోవడం లేదనే ఆ రూపంలో లేకపోలేదు. ఇంత జరుగుతున్నా అధికారులు శాశ్వత ప్రభుత్వ బోర్డులు ఎందుకు పెట్టడం లేదనిది అంతుచిక్కని పెద్ద ప్రశ్నగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బట్టి పై చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచి చూడాలిందే.






## అధికార ప్రభుత్వం గ్రామపంచాయతీపై విసుగు చెందిన కాలనీవాసులు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 23**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం లోని 12వ వార్డు కాలనీవాసులు చాలా రోజుల నుండి మంచినీటి సమస్యతో చాలా ఇబ్బందులకు గురి అయ్యారు స్వయంగా తామే మంచినీటి కోసం పైపులైన్ మరమ్మతులను చేపించుకోవడం చాలా దుస్థితికి దారితీస్తుంది వివరాల్లోకి వెళితే మండలంలోని 12వ వార్డులో కాలనీవాసులు సుందరీ కరణ పనులలో భాగంగా పైప్ లైన్లు ధ్వంసం కావడంతో గత కొన్ని నెలల నుండి త్రాగునీటి సమస్యకు గురి అవుతున్నారు ఎన్నిసార్లు అధికార ప్రభుత్వానికి మరియు గ్రామపంచాయతీకి వారి గోడును విన్నవించుకున్న పట్టించుకునే నాధుడే కరువు అవడంతో చివరకు ఆ కాలనీవాసులు ఆ మంచినీటి పైపులైన్ మరమత్తు పనులను స్వయంగా తామే బాగు చేసుకోవడం పై మండలంలోని అధికార ప్రభుత్వం మరియు గ్రామపంచాయతీ పని తీరు స్పష్టంగా ప్రజలకు తేటతెల్లమవుతుంది ఇప్పటికైనా అధికార ప్రభుత్వం గ్రామపంచాయతీ స్పందించేన లేదా వేచి చూడాల్సి ఉంది



## డీఎస్సీలో సత్తా చాటిన బైలపూడి విద్యార్థులు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో బయలపూడి విద్యార్థులు సత్తా చాటారు. బైలపూడి కి చెందిన గంజి రవి సోషల్ సబ్జెక్టులో స్కూల్ అసిస్టెంట్ పోస్టుకు ఒకటవ ర్యాంక్, గాడి అనిల్ 15 వ ర్యాంక్, ఆర్ త్రినాథ్ 25 వ ర్యాంక్ సాధించారు. ఇదే కాకుండా ఇటీవల విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో అదే గ్రామానికి చెందిన గాడి లక్ష్మి, అధికారి వాసు తమ సత్తా చాటారు. అయితే అధికారి వాసు తెలంగాణ రాష్ట్రంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఆంధ్రప్రదేశ్ లో జరిగిన పరీక్షలకు హాజరై సత్తా చాటి తన ప్రతిభ కనబరిచారు. ఒకే ఏడాది గ్రామానికి చెందిన ఐదుగురు విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి ఉద్యోగాలు పొందడంతో గ్రామంలో నాయకులు ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన జనసేన నేత జీవీ మూర్తి విలేకరులతో మాట్లాడుతూ తమ గ్రామం నుండి ప్రతి ఏడాది అనేక మంది యువకులు ఉద్యోగాల్లో చేరుతున్నారని ఎంతో తమ గ్రామానికి గర్వకారణంగా నిలుస్తుందన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన యువత కూడా ఉద్యోగాల వైపు దృష్టిసారించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## మండపాల నిర్వాహకులు డిడిలు కట్టి విద్యుత్ వాడాలి

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 23:**

వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు నిర్వాహకులు విద్యుత్ కనెక్షన్ కోసం ఆన్లైన్ లో డిడిలు కట్టి కనెక్షన్ తీసుకోవాలని ట్రాన్స్ కో ఏడిఈ నాగిరెడ్డి అన్నారు.శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ..విద్యుత్ శాఖ సిబ్బంది ద్వారానే కనెక్షన్ తీసుకోవాలని,నాణ్యమైన విద్యుత్ తీగలు, పరికరాలు వాడాలని,మండపం వద్ద సంబంధిత అధికారి లేదా సిబ్బంది చరవాణి నంబర్ ఉంచుకోవాలని,మండపాల వద్ద ఖచ్చిత మైన ప్రమాణాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు.



## విప్లవ జోహర్లతో ఘన నివాళులు అర్పించిన సిపిఐ మండల సమితి

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 23**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల సిపిఐ పార్టీ ఆద్వర్యంలో సిపిఐ అరుణతార భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి విప్లవ జోహార్లతో నివాళులు అర్పించడం జరిగింది అనంతరం మండల సిపిఐ కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ సుధాకర్ రెడ్డి తమ తండ్రి పిన తండ్రుల ప్రభావంతో కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ప్రభావితమై కర్నూల్ లో విద్యాభ్యాసం చేస్తూనే సిపిఐ ఇచ్చిన మార్గదర్శకత్వంలో పార్టీ కార్యకర్తగా కొనసాగించారు ఆ తదుపరి పార్టీ ఆదేశాల మేరకు విద్యార్థులను కూడగట్టేందుకు ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ నందు ఎల్ ఎల్ బి లో చేరి లా పూర్తి చేశాడు రాష్ట్రవ్యాప్త విద్యార్థి ఉద్యమానికి బాటలు వేశాడు పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతూ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ నుండి ఎన్నికైనాడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 100 రోజుల పనిని సాధించిన ఘనత సుధాకర్ రెడ్డి గారిది అన్నారు సరళీకృత ఆర్థిక విధానాల అలుపెరుగని పోరాటాలకు నాయకత్వం వహించాడని హాజరైన కార్యకర్తలు స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మర్రి విజయ్ ఎల్కతుర్తి సిపిఐ గ్రామ కార్యదర్శి వేముల కృష్ణాకర్ సిపిఐ మండల సమితి సభ్యులు తండ మొండయ్య యంజాల పోచయ్య ఎర్ర ప్రకాష్ బాషిక ఐలయ్య తులసి రామ్ కుక్క మూడి రాజేష్ భవన నిర్మాణ కూలీల సంఘం మండల అధ్యక్షులు రేణికుంట్ల సాంబయ్య ఆటో కార్మిక నాయకులు శనిగరపు రాజయ్య కోరి బిక్షపతి తూర్పాటి శ్రీనివాస్ ఆటో కార్మికులు అజయ్ కోటి మహమ్మద్ సుకుర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు



# మధ్యవర్తిత్వం ద్వారానే వివాదాలు పరిష్కారం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు శాంతి యుత జీవనానికి మధ్య వర్తిత్వం సులువైన మార్గం అని 9వ అదనపు జిల్లా జడ్జి ఎం అనురాధ అన్నారు. రాష్ట్ర మరియు జిల్లా న్యాయాధికార సంస్థల ఆదేశాల మేరకు శనివారం కొవ్వూరు పట్టణంలోని కోర్ట్ ప్రాగణం నందు చైర్మన్ 9 వ అదనపు జిల్లా జడ్జి ఎం .అనురాధ మధ్య వర్తిత్వం న్యాయ వాదులతో సమేవేశం నిర్వహించారు .కొవ్వూరు కోర్ట్ ప్రాగణం నందు జులై 10వ తేదీ నుండి సెప్టెంబర్ 30 తేదీ వరకు 90రోజులు పాటు మధ్యవర్తిత్వం తో కేసులు పరిష్కారం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మీడియేషన్ ఓ పి కేసులలో 30 జంటలకు మీడియేసన్ జరపగా ఒక ఓ పి కేసులో ఒక జంట ను కలపడం జరిగింది. ఈ సందర్భంగా 9 వ అదనపు జిల్లా జడ్జ్ ఎం అనురాధ మాట్లాడుతూ కక్షి దారులమధ్య మనస్పర్థలు లేకుండా సత్వర న్యాయం కోసం మధ్య వర్తిత్వం ద్వారా సమన్యాయం జరుగుతుందని, దీర్ఘ కాలిక కేసుల పరిష్కరని కి రాజీయే రాజమార్గం అని అన్నారు .కోర్ట్ ల లో ఏళ్ళ తరబడి పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారంలో కక్షి దారులు మధ్య వర్తిత్వం ద్వారా రాజీ పడితే తమ విలువైన సమయన్ని డబ్బు ను ఆదా చేసుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడప వచ్చునని తెలిపారు.కేసుల రాజీకి ప్రత్యే కంగా శిక్షణ పొందిన న్యా య వాదులను నియమించడం జరిగిందని వారి సేవలను వినియోగించు కోవాలని అన్నారు .ఈ కార్య క్రమం లో సీనియర్ సివిల్ జడ్జి జి .వి .యల్ .సరస్వతి .మీడియేటర్లు పాల్గొన్నారు



# విద్యార్థులు అందరూ ఒక లక్ష్యంతో చదవాలి

**నీలగిరి వార్త ప్రతినిధి : ఆగస్టు 23**

తర్లుపాడు మండలం చెన్నారెడ్డి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం బాలరాజు అధ్యక్షతన చదువు ప్రాముఖ్యత పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ పాల్గొన్నారు ఈ సందర్భంగా చిన్ని సేవాసంస్థ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ క్రమ శిక్షణతో ఒక లక్ష్యంతో చదవాలి అని అన్నారు అలాగే చదువు ఉన్నతస్థాయి చేరుస్తుంది అని అన్నారు చదువు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు విద్యార్థులు అందరూ ఫోన్ కు దూరంగా ఉండాలి అని అన్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మంచి పవర్తన కలిగి ఉన్నత లక్ష్య సాధన కోసం కష్టపడి చదవి మంచి భవిష్యత్తు కలిగి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకోని రావాలి అన్నారు అలాగే ఉపాధ్యాయులు ముందు ఉండి విద్యార్థులను నడిపించుకు కృత నిశ్చయంతో ఉన్నారు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఓ రవి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్పేస్ గురించి విద్యార్థులకు వివరించారు విద్యార్థులకు కష్టపడి చదివే అలవాటు పెంపోదించుటకు విద్యార్థులు చేత ప్రతిజ్ఞ చేయించారు సొసైటి సభ్యుడు మహేష్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువంకోనుటకు అన్నివిధాల ప్రధానోపాధ్యాయులు సహకారం లభిస్తుంది అని ఉపాధ్యాయుల సహకారాన్ని అందిచేందుకు కృషి చేస్తారు అని తెలియజేశారు

ఈ సందర్భంగా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ ను సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం బాలరాజు చిన్ని సేవా సంస్థ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ సోసైటి సభ్యుడు మహేష్ నాయక్ ఉపాధ్యాయులు కోటి మోహన్ నరసింహారావు హేమలత రాజ శేఖర్ రెడ్డి రమేష్ బాబు కిషోర్ బ్రహ్మం పాల్గొన్నారు




# అక్రమిత ప్రభుత్వ భూమిలో మొక్కలు తొలగించిన ఆర్ ఐ

**బుచ్చయ్యపేట నీలగిరి వార్త ఉత్తరాంధ్ర బ్యూరో**

ప్రభుత్వ భూమిని ఆక్రమించిందే కాకుండా మొక్కలు నాటిన విషయం తెలుసుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంఘటన స్థలానికి వెళ్లి మొక్కలు తొలగించిన సంఘటన అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలంలో చోటుచేసుకుంది.బుచ్చయ్యపేట మండలం పెద మదిన గ్రామంలో ఆక్రమణ గురైన ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 81 లో ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డును తొలగించి భూమి అక్రమంగా నాటిన యూకలిప్టస్ మొక్కలను మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారి శనివారం తొలగించారు. అక్రమిత భూమి లోఆక్రమణ జరగకుండా చూడవలసిన వీఆర్ఏ రాజులు నిర్లక్ష్యంగా వ్యవహరించి సదరు భూమి ఆక్రమణకు గురి అవుతున్న అధికారులకు చెప్పకుండా, ఆక్రమణకు గురయ్యేలా చేసినందుకు సదరవ్యక్తిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిపారు. భూమి ఆక్రమణకు గురికావడానికి ప్రత్యక్షంగా వీఆర్ఏ అని తెలిసి నందున వీఆర్ఏ ని తక్షణమే విధులనుంచి తొలగించి ఆక్రమణ అడ్డుకోవాలని ఉన్నత అధికారులకు కోరినట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ తెలిపారు. సదరు భూమిపై ఆక్రమాలను తొలగించుటకు వీఆర్ఏ సహకారం కావాలని వీఆర్ఏ అధ్యక్షుడైన బొట్టు శ్రీనుకు లెటర్ ఇచ్చుకొని వీఆర్ఏ లను తీసుకువెళ్లే దుస్థితి కలిగిందని రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆవేదన వ్యక్తపరిచారు రెవెన్యూ ఇన్స్పెక్టర్ చెప్పినప్పటికీ వీఆర్ఏ బాధ్యతగా విధులు నిర్వహించకపోవడమే కాకుండా రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆదేశాలను సైతం దేఖాతలు చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది



# మెడికల్ కాలేజీ వద్ద నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపిన ప్రజా సంకల్ప వేదిక

**నీలగిరి వార్త ప్రతినిధి మార్కాపురం ఆగస్టు 23**

(మార్కాపురం, 23-08-2025) రాష్ట్రంలో నూతనంగా ఆమోదించబడిన మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు నిలిపివేయడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందని నల్ల బ్యాడ్జిలతో శిదిలావస్థకు చేరుతున్న మార్కాపురం మెడికల్ కాలేజీ వద్ద నిరసన తెలిపిన ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మదిరె రంగ సాయి రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా సంకల్ప వేదిక ఉన్నతస్థాయి కమిటీ బృందం.గత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఆరోగ్య సంరక్షణ రంగంలో విప్లవాత్మక సంస్కరణలను ప్రారంభించిందని, రూ.8,480 కోట్ల పెట్టుబడితో 17 కొత్త వైద్య కళాశాలలను స్థాపించిందని ఆయన అన్నారు. ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలో ఒక వైద్య కళాశాలను ఏర్పాటు చేయడం ఈ చొరవ లక్ష్యం అని, తద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ నిపుణుల లభ్యతను పెంచడం ఈ చొరవ లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ కళాశాలల్లో ఐదు కళాశాలలు ఇప్పటికే 2023-24 విద్యా సంవత్సరానికి తరగతులను ప్రారంభించాయని, రాష్ట్రానికి 750 ఎంబిబిఎస్ సీట్లను జోడించాయని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరించే ప్రణాళికలను పునఃపరిశీలించాలని కోరారు.ఇది విద్యార్థుల భవిష్యత్తుపై, గ్రామీణ ప్రాంతాల ఆరోగ్య సేవలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.ప్రతీ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ అవసరమని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రకటించాయి.అయితే ప్రస్తుతం నిర్మాణం ఆగిపోవడం వల్లవైద్య విద్య పట్ల ఆసక్తిగా ఉన్న విద్యార్థులు నష్టపోతున్నారు.స్థానిక ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సదుపాయాలు రాకుండా పోతున్నాయి.ఇప్పటికే నిర్మాణం మొదలైన ప్రాజెక్టులు నిరుపయోగంగా శిదిలావస్థకు చేరుతున్నాయి.ఈ మెడికల్ కళాశాల నిర్మాణాల నిలిపివేతను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వైద్య విద్యార్థుల మరియు ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం నల్ల బ్యాడ్జిలు ధరించి శాంతియుత నిరసన కార్యక్రమం



నిర్వహించారు.ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మదిరె రంగ సాయి రెడ్డి నాలుగు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు:1. నిలిపివేసిన మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వెంటనే పునఃప్రారంభించాలి.2. నిర్మాణానికి తగిన నిధులను కేటాయించి వేగంగా పూర్తి చేయాలి.3. ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసే హామీని అమలు చేయాలి.4. ప్రవేటికరించే ప్రణాళికలను పునః పరిశీలించాలి. ఈ కార్యక్రమం లో ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక విభాగ రాష్ట్ర అధ్యక్షులు గొలమారి శివా రెడ్డి, సమాచార హక్కు విభాగ రాష్ట్ర సలహాదారులు తిప్పనబోయిన మల్లికార్జున, అవినీతి నిరోధక విభాగ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మొహమ్మద్ గౌస్, సమాచార హక్కు విభాగ జిల్లా ఉపాధ్యక్షులు బైసాని పవన్ కుమార్ మరియు నాలి బాలు తదితరులు పాల్గొని శాంతియుతంగా నిరసన తెలిపారు.

# వినాయక చవితి మండపాలు ఏర్పాటుకు పోలీస్ అనుమతులు తప్పనిసరి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



వినాయక చవితి మండపాలు పోలీస్ అనుమతి లేకుండా ఎటువంటి మండపాలు ఏర్పాటు చేయరాదని సీఐ అప్పలరాజు శనివారం మీడియాకు తెలియజేశారు. మండపాల అనుమతి తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో గణేష్ ఉత్సవ్. నెట్ వెబ్‌సైట్ ద్వారా పొందాలనీ, అనుమతి పొందడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. అప్లికేషన్ ప్రకారం పోలీస్ వారు మండప స్థలానికి వెళ్లి తనిఖీ చేసి, నిబంధనల ప్రకారం అన్ని కరెక్ట్‌గా ఉన్నట్లయితే అనుమతి జారీ చేస్తారని తెలియజేశారు. బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసే మండపాలకు అనుమతులు తప్పనిసరి అన్నారు.విద్యుత్ పనులు సర్టిఫైడ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్లచే మాత్రమే చేయించాలి. పవర్ లైన్లు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓవర్‌లోడ్ కనెక్షన్లు, హాలోజన్ లైట్లు వాడరాదని, మండపాల్లో పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలు, జూదం పూర్తిగా నిషిద్ధమని, డి.జె సిస్టమ్స్ వాడరాదన్నారు. మైకులు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు నిషేధమని తెలిపారు. అగ్నిప్రమాద నివారణకు చర్యలు (నీటి డ్రములు, ఇసుక బస్తాలు, ఫైర్ ఫైటింగ్ సిస్టం) తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ మండపంలో కనీసం 3-4 వాలంటీర్లు 24/7 గంటలు అందుబాటులో ఉండాలని, వారి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్‌కి ఇవ్వాలని తెలియజేశారు. రహదారికి మండపాలు అడ్డంకి కాకుండా ఒక వైపు మాత్రమే ఏర్పాటు చేయాలని, వాహనాలు పార్క్ చేయరాదని, సాఫీగా దర్శనాల కోసం వాలంటీర్లు ఉండాలన్నారు. పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ తప్పనిసరని తెలిపారు. బలవంతంగా డొనేషన్లు వసూలు చేయరాదని, ఈ ఏడాది నుండి డ్రోన్స్ ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడుతుందని తెలియజేశారు. విగ్రహాల నిమజ్జనం అధికారికంగా గుర్తించిన ప్రదేశాలలో మాత్రమే జరగాలని,ప్రజలు, నిర్వాహకులు పై మార్గదర్శకాలను కచ్చితంగా పాటించి, వినాయక ఉత్సవాలను శాంతియుతంగా, భద్రంగా జరపాలని విజ్ఞప్తి చేశారు.

# ఆత్మహత్యకు ప్రయత్నించిన యువకుడిని కాపాడిన మార్కాపురం గ్రామీణ ఎస్సై అంకమ్మరావు

**మార్కాపురం నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 23**

మార్కాపురం పట్టణానికి చెందిన తన్నీరు సురేంద్ర (33) కుటుంబ సమస్యల కారణంగా ఉదయం 10 గంటలకు తాను చనిపోతున్నాను చెప్పి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి. రైల్వే ట్రాక్ వైపు వెళ్ళాడు ఈ విషయాన్ని తెలుసుకున్న తన అక్క వెంటనే మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్. కు సమాచారం అందించారు వెంటనే స్పందించిన డి.ఎస్.పి నాగరాజు మరియు సీఐ సుబ్బారావు వారి ఆదేశాలతో గ్రామీణ ఎస్ఐ అంకమ్మరావు సిబ్బందితో ఐటి కోడ్ టీం సాయంతో. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సురేంద్ర ఉన్న ప్రదేశాన్ని గుర్తించి ఆ ప్రాంతానికి చేరుకొని అతని ప్రాణాలను కాపాడడం జరిగింది నరేంద్రకు కౌన్సిలింగ్ ఇచ్చి. మానసికంగా ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. వెంటనే స్పందించిన ఎస్సై అంకమ్మరావు మరియు సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు విధి నిర్వహణలో పనితీరు కనబడుతున్న ఎస్సై అంకమ్మరావుకు కానిస్టేబుల్ కాశీ రావు. రంగనాయకులకు ఐటీ కోర్ సిబ్బందికి ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ . ప్రత్యేక అభినందనలు తెలియజేశారు



# గుంటి రంగస్వామిని దర్శించుకున్న బుట్టా రేణుక బుట్టా శివ నీలకంఠ

**ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (23 ఆగస్టు)**

ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఎమ్మిగనూరు పట్టణంలోని 28 వ వార్డు వెంకటాపురం లో శ్రావణమాసంలో 4వ శనివారం జరిగే గుంటి రంగస్వామి రథోత్సవంలో పాల్గొని స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బోయ బజారి,పట్టణ యువజన విభాగం అధ్యక్షులు బోయరాజు, కే సునీల్ కుమార్, కోటకొండ నరసింహులు,ముగితి విరుపాక్షి రెడ్డి,మహబూబ్ బేగ్,మధుబాబు,చేనేత మల్లికార్జున,భాస్కర్ రెడ్డి,లతా రెడ్డి,బసిరెడ్డి, మంజునాథ్, నరసింహులు,ఇబ్రహీం,గౌస్, యూసుఫ్, సురేష్ నాయుడు, వెంకటాపురం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# బి వి కే పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల ఎస్ పి ఎల్, ఏ ఎస్ పి ఎల్ ఎన్నిక

## ఎస్ పి ఎల్ గా ఆర్య వర్ధన్, ఏ ఎస్ పి ఎల్ గా పూజిత ఎన్నిక

**అల్లూరి జిల్లా పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

భారతీయ విద్యా కేంద్రం పాడేరు విజ్ఞాన భారతి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎస్ పి ఎల్, ఏ ఎస్ పి ఎల్, జిపిఎల్ ఎన్నికలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వై ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బి నవదీప్, ఎస్ పి ఎల్ గా ఎన్నికయ్యాగా, ఏ ఎస్ పి ఎల్ గా జి ఆర్య వర్ధన్, వి పూజిత, జి పి ఎల్ గా కె ఉశాశ్రీ, ఏ జి పి ఎల్ గా, ఎన్నికయరని ప్రధానోపాధ్యాయులు ఏ వై ఆచారి తెలిపారు. ఈ కార్యక్రమా డిసి చైర్మన్ మఠం సూర్యనారాయణ నాయుడు, కరస్పాండెంట్ టి బాబురావు, ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు ఆటపాటల్లో మరింతగా చురుకుగా పాల్గొని విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్యాలు సుఖవంతంగా ఉంచుకోవాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలన్నారు.విద్యార్థినీ విద్యార్థుల సమస్యలు ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలి అంటే లీడర్షిప్ అవసరమని వారన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇన్సర్వీస్ డాక్టర్ల పీజీ కోటాను యధాతతం చేయాలని.వినతి పత్రం

**మార్కాపురం నీలగిరి వార్తా ప్రతినిధి ఆగస్టు 23**

మార్కాపురం రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న ఇన్సర్వీస్ డాక్టర్ల పీజీ కోటాను 20 శాతం నుండి 15 శాతానికి తగ్గించడాన్ని నిరసిస్తూ, ప్రస్తుతం అమలవుతున్న 20 శాతాన్ని యధాతధంగా కొనసాగించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్. కాటమాల రాహుల్ వారి అసోసియేషన్ సభ్యులతో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు కి వినతి పత్రం సమర్పించారు. కేవలం 7 శాఖలలో సర్వీసు కోట కాకుండా గతంలో మాదిరిగా అన్ని శాఖలలో సర్వీస్ కోట అమలయ్యేలా చూడాలని జనరల్ సెక్రటరీ డాక్టర్. ఖాదర్ మస్తాన్ బి తెలిపారు. గత సంవత్సరం చర్చల సందర్భంగా ఇచ్చిన హామీలో భాగంగా సర్వీస్ కోట తగ్గించే ఉద్దేశం ఉన్న యెడల అసోసియేషన్ ప్రతినిధులతొ సంప్రదింపులు జరిపిన తరువాత మాత్రమే తగ్గింపు నిర్ణయం తీసుకుంటామని ఇచ్చిన హామీని ప్రభుత్వం విస్మరించి ఇప్పుడు ఏకపక్షంగా.సర్వీస్.కూడాతగ్గించడం బాధాకరమని ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సుందర్ ప్రసాద్ అన్నారు గిరిజన, పల్లె ప్రాంతాల్లో సంవత్సరాలుగా పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్ల కెరీర్ పై సర్వీస్ కోట తగ్గింపు నిర్ణయం అశనిపాతమని అసోసియేషన్ సభ్యులు డాక్టర్ నబీవలి అన్నారు. ప్రస్తుతం అమలవుతున్న 20 శాతం సర్వీస్ కోటాను యధాతరంగా కొనసాగించాలని డాక్టర్ కుమారస్వామి ప్రభుత్వాన్ని కోరారు.



# డీఎస్సీ ఫలితాల్లో చదువుల తల్లి జ్యోత్స్నకి ర్యాంకుల వర్షం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



అనకాపల్లి జిల్లా, చోడవరం మండలం, శివాలయం వీధికి చెందిన మధ్యతరగతి వ్యవసాయ కుటుంబం కురచా నారాయణమూర్తి వెంకటలక్ష్మి దంపతుల ద్వితీయ పుత్రిక జ్యోత్స్న రాష్ట్రవ్యాప్తంగా ర్యాంకుల వర్షం కురిపించింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన డీఎస్సీ టీచర్ ఉద్యోగాల ఫలితాల్లో జ్యోత్స్న హిందీ విభాగంలో విశేష విజయాన్ని సాధించింది.హిందీ స్కూల్ అసిస్టెంట్ విభాగం: 86.05 మార్కులతో విశాఖపట్నం జిల్లా ఫస్ట్ ర్యాంక్, రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంటి.జి.టి విభాగం: 88.05 మార్కులతో జోన్-1 లో ప్రథమ స్థానం, రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్పి.జి.టి విభాగం: 82.05 మార్కులతో జోన్-1 లో రెండవ స్థానం, రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానం ఇది కొత్త విషయం కాదు. గతంలో కూడా ఆమె ఉమ్మడి రాష్ట్రంలో నిర్వహించిన టెట్ పరీక్షలో ఫస్ట్ ర్యాంక్ సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది. హిందీ టీచర్ లక్ష్మి ద్వారా చిన్నప్పటి నుంచే హిందీపై ఆసక్తి పెంచుకున్న జ్యోత్స్న , ఆమె మార్గదర్శకత్వంలో 10వ తరగతి చదువుతున్న సమయంలోనే హిందీలో ప్రాథమిక ,మాధ్యమిక, ప్రవీణ పూర్తి చేసింది "ఎప్పటికైనా హిందీ టీచర్ కావాలి" అనే లక్ష్యాన్ని పెట్టుకొని నిబద్ధతతో కృషి చేసింది. 2019-20లో అనకాపల్లిలో హిందీ పండిట్ కోర్సు పూర్తి చేసి, శ్రీకాకుళంలోని శ్రీ గౌరీ ఇన్స్టిట్యూట్లో గోవింద , సింహాచలం మార్గదర్శకత్వంలో శిక్షణ పొందింది. గత ఏడాది నుండి ఇంట్లోనే కటోర సాధన చేస్తూ తన ప్రిపరేషన్‌ను కొనసాగించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, ప్రేరణే ప్రధాన కారణం. ప్రతి క్షణం నన్ను నమ్ముతూ, ధైర్యం చెప్పి ముందుకు నడిపించారని జ్యోత్స్న తెలిపింది.చోడవరం ప్రాంతానికి చెందిన జ్యోత్స్నకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ర్యాంకులు రావడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# అనుమతి ఇచ్చిన ప్రదేశాల్లో నిమజ్జనం

## ఆర్డిఓ రాణి సుస్మిత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు డివిజన్ పరిధిలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించే కమిటీ సభ్యులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి అని ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు వినాయక చవితి ఉత్సవాలపై సమీక్ష సమావేశం శనివారం కొవ్వూరు పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం నందు ఆర్డిఓ రాణి సుస్మిత డీఎస్పీ దేవ కుమార్ తో కలిసి కొవ్వూరు డివిజన్ అధికారి యంత్రాంగంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ ప్రతి మండపానికి పోలీస్,రెవెన్యూ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని మండపానికి అనుమతి కోసం ఎంపీడీవో కార్యాలయంలో సింగిల్ విండో వ్యవస్థ ద్వారా అనుమతులు పొందెందుకు ఏర్పాటు చేశామని పోలీస్ శాఖకు ఒక యాప్ వచ్చిందని ఆ యాప్ లో కమిటీ సభ్యులు వివరాలు తీసుకుంటారని నిమజ్జల కార్యక్రమం ఎప్పుడు చేస్తారని వివరాలు తీసుకుంటారని నిమజ్జనం చేసేటప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని గోదావరి ఉదృతంగా ప్రవహించడంవల్ల నిమజ్జనానికి కొన్ని ప్రదేశాలు మాత్రమే అనుమతిస్తామని అక్కడ మాత్రమే నిమజ్జనం చేయాలని ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని అన్నారు డీఎస్పీ దేవ్ కుమార్ మాట్లాడుతూ పలు సెంటర్లో ఏర్పాటు చేసే మండపాలకు ట్రాఫిక్ ట్రాఫిక్ ప్రజలకు ఇబ్బందులు లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రతి మండపానికి తప్పనిసరిగా పోలీస్ అనుమతి తీసుకోవాలని అన్నారు . ఈ సమీక్ష సమావేశంలో కొవ్వూరు డివిజన్ పోలీస్,రెవెన్యూ, ఇరిగేషన్ పంచాయితీ వైద్య ఆర్అండ్ బి ఫైర్ అధికారులు పాల్గొన్నారు



# ఆదివాసులకు ఒక న్యాయం..!

## గిరిజనేతరులకు మరో న్యాయమా..!!

### డ్వామా పిడి వ్యవహార శైలిపై బగ్గుమన్న రాధాకృష్ణ

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**



అల్లూరి సీతారామరాజు జిల్లా డ్వామా పిడి కార్యాలయంలో గిరిజనులకు ఒక న్యాయం గిరిజనేతరులకు మరో న్యాయమా...? అని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ప్రశ్నించారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఒక (టి ఏ) ముగ్గురు (సి ఓ) లు ఈ నలుగురు ఆదివాసి ఉద్యోగులను ఎటువంటి ఏ కారణాలు లేకుండా డ్వామా పిడి టి ఓ సి (టెంపరరీ,అవుట్ ఆఫ్, కాంట్రాక్ట్ ఆర్డర్ ఇష్యూ)ను ఆ నలుగురిని నిలుపుదల చేశారు. వీరికి మూడు నెలల తర్వాత రీ జ్వానింగ్ చేసుకుంటామని డ్వామా పిడి ఆదేశాలు జారీ చేసి ఉన్నారు.ఇదిలా ఉండగా పాడేరు ఎంజిఎన్ఆర్జిఎస్ లో విధులు నిర్వహిస్తున్న ఏపీవో విధులకు గైరజార్ అవడంతో, అల్లూరి జిల్లా డ్వామా పీడీ ఆగస్టు 15 న (టి ఓ సి )లో పెట్టి వారం రోజులు గడవకముందే ఏపీవో గతంలో పనిచేసిన ఆఫీస్ నందు రీ పోస్టింగ్ ఇవ్వటం జరిగింది.ఆదివాసి ఉద్యోగులు గత నెల రోజులుగా ఆఫీసు చుట్టూ తిరుగుతున్న కనీసం రీ పోస్టింగ్ ఇవ్వకుండా తిప్పించుకుంటున్న జిల్లా స్థాయి అధికారులు. గిరిజ నేతర ఉద్యోగు ని వారం రోజులు కాకుండా అదే మండలంలో రి పోస్టింగ్ ఎలా ఇచ్చారో, ఆదివాసులకు ఒక న్యాయం..! గిరిజనేతరులకు మరో న్యాయమా...!! దీనికి జిల్లాస్థాయి అధికారులు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే గిరిజన ప్రజలందరినీ ఐక్యం చేసి డ్వామా కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న గిరిజనేతర అధికారులు గిరిజనులపై చిన్న చూపు చూడడం సరైన పద్ధతి కాదని గిరిజనుల కోసమే గిరిజన ప్రాంతంలో పనిచేయడానికి వచ్చి గిరిజనులనే కించపరిచే వ్యవహారం చేయడం అధిక ప్రాధాన్యత గిరిజనేతరులకు ఇవ్వడం చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి వస్తుందని ఇప్పటికైనా డ్వామా పిడి వ్యవహార శైలి మార్చుకొవారన్నారు.

# పేద ప్రజలకు విద్య వైద్యం అందించడమే

## కూటమి లక్ష్యం ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం అన్నదేవర పేట గ్రామంలో స్వచాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.అన్నదేవరపేటలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేసి అనంతరం మొక్కలు నాటారు. ఆసుపత్రి ని పరిశీలించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టమని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేద ప్రజలకు విద్య వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, వర్షాకాలం సందర్భంగా అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉండటం వలన ప్రతి ఒక్కరు పరిసరాలును పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అన్నదేవరపేట ప్రాథమిక చికిత్స కేంద్రం అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన ఎమ్మెల్యే ఇక్కడ వైద్య సిబ్బందినని ఆసుపత్రి ని పరిసరాలనుశుభ్రం గా ఉండేలా చూడాలన్నారు. ఆసుపత్రి శుభ్రం చేయడానికి నిధులు కావాలంటే నన్ను అడగాలని సూచించారు.. ఈ సందర్భంగా శాసనసభ్యులు తాళ్లపూడి ఎస్సై అన్నదేవరపేట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ కి స్వతంత్ర దినోత్సవం రోజు ఉత్తమ సేవా అవార్డు రావడం వల్ల వారిని సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ లక్ష్మీ లావణ్య, అన్నదేవర పేట సొసైటీ అధ్యక్షులు గురజాల ప్రసాద్, పైడిమెట్ట ఎత్తిపోతల పథకం చైర్మన్ ముళ్ళపూడి రామచంద్రరావు, కాకర్ల సత్యేంద్ర రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్ , బిజెపి మండల అధ్యక్షులు ఇండుగుల రామకృష్ణ కైకాల శ్రీనివాస్ చెవ్వూరి రాము,,మద్దిపాటి ప్రకాశం , కూచిపూడి గణపతి,నామా నరేంద్ర కుమార్ , కూచుపూడి గణపతి , కాకర్ల శ్రీను , మద్దిపాటి ప్రకాశం , గజ్జరం దత్తుడు, కొప్పాక జవహర్ విజయానంద కుమార్ , నామా నాని ,బల్లిపాడు రమేష్,దొడ్డపనేని గాంధీ, అన్నంరెడ్డి సత్తి బాబు ,రమణ సోమశేఖర్ తిగిరిపల్లి కనకరత్నం కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఎరువుల దుకాణాలపై

## వ్యవసాయాధికారుల దాడులు

### మీడియా కథనాలకు స్పందన

### ముందే సర్దుకున్న ఎరువుల డీలర్లు

### విజిలెన్స్ దాడులపై ఉప్పందిస్తున్న వ్యవసాయ ఉన్నతాధికారులు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

నకిలీ ఎరువులు, అధిక ధరలు పై సి.పి.ఐ, అనుబంధ ప్రజా సంఘాలు, మీడియా కథనాలు మేరకు ఎట్టికేలకు వ్యవసాయాధికారులు స్పందించి డీలర్లపై దాడులకు తెగబడ్డారు. మండలం లోని గవరవరంలో గల సాయి చంద్ర ఫెర్టిలైజర్స్ సాంబమూర్తి మెడికల్స్ అండ్ జనరల్ దుకాణాలపై చోడవరం ఏ. డి. ఏ రవీంద్రనాథ్ సిబ్బందితో శనివారం దాడి చేశారు. ఎరువులు దుకాణాలను ద్వారా తనిఖీ చేసిన అధికారులు రికార్డులు, గోదాముల్లో నిల్వలు పరిశీలించారు. ఎరువుల ధరలు ఏ విధంగా అమ్ముతున్నారు అనేది రైతులను అడిగి తెలుసుకున్నారు. గవరవరంలో ఎరువులు దుకాణాల్లో జరిపిన తమ తనిఖీల్లో ఎరువుల అనధికారిక నిల్వలు ధరల వత్యాసాలు లేవని ఏడీఏ రవీంద్రనాథ్ మీడియాకు తెలియజేశారు. ఈనెల 21న జరిపిన విజిలెన్స్ దాడులను వ్యవసాయ ఉన్నతాధికారి దుకాణదారులకు ఉప్పందించడంతో అక్రమార్కులు ముందే సర్దుకున్నారు. ఖరీఫ్ సీజన్లో ఎరువులు దొరక్క రైతాంగం ఇబ్బంది పడుతున్నారని ఏపీ రైతు సంఘం రైతుకూలీ సంఘాలు ఆందోళన చెందుతున్నాయి. అన్నదాతల అవసరాలను ఆసరాగా చేసుకున్న అక్రమార్కులు నకిలీ ఎరువులను నాణ్యమైన కంపెనీల పేరుతో డమ్మీ గోనెసంచుల్లో నింపి అధిక ధరలకు అమ్ముతున్న ఎరువుల డీలర్లు గుట్టు రట్టవ్వడంతో వ్యవసాయ ఉన్నతాధికారి ఒకరు విజిలెన్స్ దాడులపై ఉప్పందిస్తున్నట్లు వినియోగదారుల వినికిడి . మీడియాను ప్రజాసంఘాలను ఊటంకించేందుకు ఉత్తుత్తిదారులతో సరిపెడుతున్నారనేది బహిరంగ రహస్యం. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎరువుల అనధికారిక నిల్వలు, అధిక ధరలపై వ్యవసాయాధికారులు మండలం లోని ప్రతి దుకాణం పై నిఘా ఉంచాల్సిందిగా ఏపీ రైతు సంఘం డిమాండ్ చేస్తోంది. రైతాంగానికి అవసరమైన ఎరువులు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.



# వ్యక్తి గత పరిశుభ్రతతో వ్యాదులు నియంత్రణ

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వర్షాకాలంలో వ్యాదులు నియంత్రించ వచ్చని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ అన్నారు. వర్షాకాల పరిశుభ్రత అనే అంశంతో శనివారం స్థానిక ఎపి ఆర్ కళాశాల మైదానంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షా కాలంలో తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. విద్యార్ధులు సెలవులకు ఇళ్లకు వెళ్లినపుడు తలిదండ్రులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, దోమతెరల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. చేతులను పరిశుభ్రంగా కడిగితే నలభై శాతం వ్యాదులకు దూరం కావచ్చన్నారు. వారం వారం గోళ్లను కత్తిరించుకోవాలని సూచించారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రతీ శుక్రవారం డ్రైడే నిర్వహించాలని అన్నారు. గ్రామాల్లో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు.

### ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద

ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతోందని పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి స్పష్టం చేసారు. ప్రతీ నెలా మూడవ శుక్రవారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహంచి పరిశుభ్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నారని అన్నారు. ప్రజల భాగ స్వామ్యతోనే సమాజం ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. చేతులు పరిశుభ్రతపై అందరికి అవగాహన ఉండాలన్నారు. కోవిడ్ సమయం చేతులను నిత్యం సానిటైజేషన్ చేసేవాళ్లమని గుర్తు చేసారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించి వ్యాయామం, యోగా, వాకింగ్ కార్యక్రమాలు చేయాలని సూచించారు. మినుములూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా. సాయి శ్రీ వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రం చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం కుమ్మరి పుట్టు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. కుమ్మరిపుట్టు గ్రామంలో ఉన్న సమస్యలను ఆరా తీసారు. గ్రామ పంచాయతీ నిధులతో బోరు మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, జిల్లా పంచాయతీ అధికారి కె.పి. చంద్ర శేఖర్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ బివివి నాగేశ్వరరావు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు, అదనపు జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డా. టి.ప్రతాప్, జిల్లా మలేరియా అధికారి తులసి, డి ఇ ఓ పి. బ్రహ్మాజీరావు, ఎంపిడి ఓ జె. తేజ రతన్, తాహాశీల్దార్ డి. అరుణ్ చంద్ర చింతల వీధి సర్పంచ్ సీతమ్మ, లగిశపల్లి సర్పంచ్ పార్వతమ్మ, ఎంపిటిసి గిడ్డి విజయ లక్ష్మి, మాజీ ఎంపిపి బొర్రా విజయ రాణి పాల్గొన్నారు.



# వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

భారీ వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సూర్య నారాయణమూర్తి అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మండల పరిషత్ ముంచింగి పుట్టు మండలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎల్పిఓ పి కుమార్ పర్యవేక్షణలో శనివారం భారీ వర్షాల కారణంగా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, ఆశా వర్కర్లు ,స్కూల్ విద్యార్థులు, పురప్రజలు, కళాకారుల బృందం చే ర్యాలీ నిర్వహించారు.భారీ వర్షం కారణంగా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు, దోమల నివారణకు చర్యలు, ప్లాస్టిక్ కవర్ల నిషేధం, ఆహారపు అలవాట్లు ఎప్పటికప్పుడు చేతులు పరిసరములుగా ఉంచుకొనుటకు, అంశములపై తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమములో మండల పరిషత్ పరిధిలో గల అధికార, అనధికార సిబ్బంది పాల్గొన్నారు.




# బి.ఎన్. రోడ్డు మరమ్మతులకు వచ్చే నెల 20

## డెడ్ లైన్ - 9వ అదనపు జిల్లా కోర్టు సీరియస్

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా చోడవరం ప్రధాన రహదారి గోతులుమయమైన భీమిలి నర్సీపట్నం రోడ్డు (బీఎన్ రోడ్డు) సమస్య పై ప్రతివాదులపై 9వ జిల్లా అదనపు కోర్టు సీరియస్ అయింది. న్యాయవాదులు, ఆర్క్ స్వచ్ఛంద సంస్థ, ఫోరం ఫర్ బెటర్, వికలాంగుల సంక్షేమం సంఘం తరపున కోర్టులో దాఖలు చేసిన ప్రీ లిటిగేషన్ కేసు (పిఎల్.సి)లో శనివారం జరిగిన రెండవ వాయిదాకు ఆర్ అండ్ బి, కాంట్రాక్టర్ , సి అండ్ సి అధికారులు చోడవరం లోని తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి హరి నారాయణ ఎదుట హాజరయ్యారు. మొదటి సారిగా కాంట్రాక్టర్, సి అండ్ సి తరపున మూడు జిల్లాల ఇంజినీర్ అధికారి, ఈఈ హాజరయ్యారు. ఈ ఏడాది సెప్టెంబర్ 20 లోగా వెంకన్న పాలెం - వడ్డాది రోడ్డు రిపేర్లు పూర్తి చేసి రోడ్డు వెడల్పు చేయడం జరుతుంది అని, కాంట్రాక్టర్ కోర్టు వారికి తెలియజేశారు. పూర్తి గా అయ్యేటట్లు గా డిపార్ట్మెంట్ వారి భాధ్యత కూడా తెలియజేయడం జరిగింది. కాంట్రాక్టర్ తీసుకున్న 10 రోడ్లు లో రెండు రోడ్స్ (వెంకన్న పాలెం నుండి వడ్డాది.వడ్డాది నుండి రావికమతం) వున్నాయి. ఇప్పటికే రావికమతం - వడ్డాది రోడ్డు పని ప్రారంభించి కొంతవరకు వెయ్యడం జరిగింది అని తెలిపారు. 10, 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తాం అని కోర్టు వారికి తెలిపారు.. 20బి09బి2025 వరకు పని ప్రోగ్రెస్ ను చూడడం జరుగుతుందని, ...ప్రోగ్రెస్ లేని పక్షంలో లో రాజ్యాంగ బద్ధమైన ప్రజా హక్కుల కోసం, తదుపరి చర్యల నిమిత్తం ఉన్నత న్యాయస్థానం ను ఆశ్రయించడం అడ్వొకేట్స్ పిటిషన్ తరపున లాయర్లు ప్రతినిధి అడ్వకేట్ డేవిడ్, ప్రజాసంఘాల తరపున ఆర్క్ ప్రసాద్ తెలియజేయడం జరిగింది. జడ్జి హరి నారాయణ సెప్టెంబర్ ఈ ఈ కేసును వాయిదా వేయడం జరిగింది.



# వరించిన కొలువులు

## గురువు'లుగా అన్నా చెల్లెళ్ళు!

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**





కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు మహా పురుషులు అవుతారు అంటూ ఓ కవి రాసిన గేయం నేడు నిజమవుతుంది అనక తప్పదు. కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని దానికి నిదర్శనం అన్నాచెల్లెళ్ల ఉపాధ్యాయ ఉద్యోగాలే అనక తప్పదు.నూతన ఉపాధ్యాయ కొలువుల్లో విజయకేతనం ఎగురవేసిన ఈ అన్నా, చెల్లెళ్ళు ప్రసంశలు అందుకుంటున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా చోడవరం మండలం జి.జగన్నాధపురానికి చెందిన దొగ్గ స్వామి శేఖర్, హైమావతి లు అన్నా చెల్లెళ్ళు. ఇటీవల వెలువడిన ఉపాధ్యాయ ఎంపిక ఫలితాల్లో వీరు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.సెకండరీ గ్రేడ్ టీచరు విభాగంలో హైమావతి 82.50, స్వామి శేఖర్ 81.4 శాతం మార్కులను స్కోర్ చేసారు.కాబోయే గురువులు గా బాధ్యతలు చేపట్టబోయే ఆ అన్నా చెల్లెళ్ళు ను ఉపాధ్యాయ లోకం అభినందిస్తోంది.పుత్రులు సాధించిన ప్రతిభ వార్త తెలుసుకున్న తల్లిదండ్రులు తబ్బిబ్బయ్యారు. వీరి తండ్రి దొగ్గ ఈశ్వరరావు ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు (పాడేరు)జిల్లా ముంచంగిపుట్టు మండలం లో బోంద్రుగుడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఎంటిఎస్(98 డిఎస్సీ) ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు.

# గిరిజన భూములకు ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాల్సిందే జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

పోల వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు, గిరిజనులకు ప్రత్యామ్నాయ భూములివ్వాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. శనివారం కలెక్టరేట్ నుండి రంపచోడవరం, చింతూరు డివిజన్ అధికారులు, తాహశీల్దారులు, పోలవరం పరిపాలనాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహంచిరు. రైతులకు ప్రత్యామ్నాయ భూములు సేకరణ, పునరావాసం, పునరేర్పాట్లుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. పునరావాస కాలనీలకు ప్రజలను తరలించడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఇటీవల వరద ప్రభావిత గ్రామాల్లో పర్యటించినపుడు పునరా వాస కాలనీలకు విద్యుత్తు, మంచినీటి సదుపాయాలు లేవని సంబంధిత ప్రజలు తన దృష్టి తీసుకుని వచ్చారని అన్నారు. పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. ఇంకా 4500 ఎకరాల భూమిని సమీకరించాలన్నారు. రైతులకు వ్యవసాయం చేయడానికి అనువుగా ఉన్న భూములను సమీకరించాలని చెప్పారు. పునరావాస కాలనీలకు దూరంగా రైతులకు భూములు కేటాయిస్తే ప్రయోజనం ఉండదని, గ్రామాలకు రెండు మూడు కిలోమీటర్ల దూరం 56 వ్యవసాయానికి భూములను కేటాయించాలని సూచించారు.జీలుగు మిల్లి, బుట్టాయ గూడెం, కుక్కనూరు గ్రామాల్లో భూములు సేకరించాలని ఆదేశించారు. ఇందుకూరు పేట గ్రామానికి స్మశాన వాటికకు భూమిని సేకరించాలని చెప్పారు.ఈ సమావేశంలో పోలవరం పరిపాలనాధికారి వి. అభిషేక్, రంపచోడవరం ఐటిడి ఏ పి ఓ కె. సింహచలం, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, చింతూరు పి ఓ అపూర్వ భరత్, ప్రత్యేక ఉప కలెక్టర్ అంబేద్కర్, చింతూరు, రంపచోడ వరం డివిజన్ల పరిధిలో పలువురు తాహశీల్దారులు పాల్గొన్నారు.

# సమాజ సేవకులు ఆర్యవైశ్యులు

## శ్రీ వాసవి సేవా సమితి సభ్యులు

## మహంకాళి ప్రణీత్ పుట్టినరోజు వేడుకలు

## జన్మదిన సందర్భంగా హరితహారం

నీలగిరి వార్త, సూర్యాపేట:-




తాను బ్రతుకుతూనే, పదిమందికి సహాయపడే సమాజ సేవకులు ఆర్యవైశ్యులు అని జిల్లా ఆర్యవైశ్య మహాసభ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, శ్రీ వాసవి సేవాసమితి సలహా దారులు బండారు రాజా తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడకుడ రియల్ ఎస్టేట్ కార్యాలయంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు, కుడ కుడ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు, శ్రీ వాసవి సేవా సమితి సభ్యులు మహంకాళి ప్రణీత్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహంకాళి ప్రణీత్ వ్యాపార రంగంలో రాణిస్తూనే ఎంతోమంది పేదవారికి సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. పెద్దలపట్ల గౌరవం, సమాజం పట్ల అవగాహన కలిగిన అజాతశత్రువు ప్రణీత్ అని కొనియాడారు. అమ్మవారి ఆశీస్సులతో దినదినాభివృద్ధి చెందాలని శ్రీ వాసవి మాత అమ్మవారిని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. వీరి వెంట వాసవి క్లబ్ సూర్యాపేట అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, తాటికొండ వెంకన్న, శ్రీరాములు, బండారు రాము తదితరులు ఉన్నారు.

# మినరల్ వాటర్ ఫిల్టర్ డ్రమ్ము అందజేత

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో కొండ భీమనపల్లి లోని ఫ్లేత్ గర్ల్స్ హాస్టల్ కు మినరల్ వాటర్ ప్లాంట్ డ్రమ్మును శనివారం అందించారు. దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి జన్మదినాన్ని పురస్కరించుకొని అందించినట్లు ప్రెసిడెంట్ ఇడం రాములు తెలిపారు. ఈ సందర్భంగా బాలికలను ఉద్దేశించి చంద్రమౌళి మాట్లాడుతూ విద్యకు పేదరికం అడ్డు కాకూడదని ఆత్మవిశ్వాసమే హద్దుగా బాలికలు ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి వనం శ్రీనివాసులు, మాకం సాయి, వనం శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాల, పి హెచ్ సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని ముదిగొండ బాలికల ఆశ్రమ పాఠశాల బొడ్డుపల్లి పి హెచ్ సి ని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు హాస్టల్లో అందుతున్న భోజనం వసతిని పరిసరాలను పరిశీలించారు . అనంతరం బొడ్డుపల్లి పి హెచ్ సి లో రోజువారి రిజిస్టర్ నమోదు ఓపి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ప్రజలకు జవాబు దారితనంగా పనిచేయాలని సూచించారు. కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, తదితర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.



# వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం - ఎంపీడీవో ప్రేమ్ సాగర్

డుంబ్రిగుడ : నీలగిరి వార్త ప్రతినిధి

వ్యక్తిగత పరిశుభ్రత తోనే ఆరోగ్యం పొందాలమని స్థానిక ఎంపీడీవో ప్రేమ్ సాగర్ చెప్పారు. మండల కేంద్రంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నుంచి మండల మండల కేంద్రం మూడు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. ప్రతి మూడవ శనివారం స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కృషి చేస్తున్నమని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ త్రివేణి,మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు

## సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సురవరంకు నివాళులు బూర వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ కార్యదర్శి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకరరెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్మబిక్షం భవన్, సీపీఐ కార్యాలయం లో సుధాకర్ రెడ్డి చిత్రపటానికి సిపిఐ సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, దోరేపల్లి శంకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలి లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. 1942 మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాన్‌రేవ్‌పల్లిలో జన్మించారు. ఆయన ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా అనంతరం కాలంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో వుంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పనిచేసిన ఆనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు. సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్ధాటి, విషయ స్పష్టత కలిగిన వక్త, ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారన్నారు. 2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ



జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ పట్టణ కమిటీ తరపున తెలియజేస్తున్నామన్నారు.

ఈ నివాళి కార్యక్రమంలో సిపిఐ పట్టణ సీనియర్ నాయకులు అనంతుల మల్లేశ్వరి, చామల అశోక్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ దేగల జనార్ధన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ కుమార్, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మం పాటి రాము, రేగటి లింగయ్య, దీకొండ శ్రీనివాస్, నీలా శ్రీనివాస్, ఎస్.కె పాషా, బూర సైదులు, దేశ గాని హేమలత, వాడపల్లి వెంకన్న, రెడీమల శ్రీనివాస్, తదితరులుపాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం రోజు డీజేలకు అనుమతి లేదు

దేవరకొండ నీలగిరి వార్త

వినాయకుల నిమజ్జనానికి డీజేలకు పర్మిషన్ లేదని దేవరకొండ సిఐ పి. వెంకట్ రెడ్డి అన్నారు.డీజే షాపు యజమానులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశానుసారం డిజిలకు ఎలాంటి పర్మిషన్ లేదని, గణేష్ మండపాల వద్ద డీజేలు పెట్టవద్దని సూచించారు. చాలామంది వృద్ధులు వయస్సు పైబడిన వారు డీజే శబ్దాలతో గుండెనొప్పి వచ్చే అవకాశం ఉన్నందున మరియు శబ్ద కాలుష్యం పెరిగే అవకాశం ఉన్నందున డీజేలు ఉపయోగించవద్దన్నారు. దాని స్థానంలో సాధారణ శబ్దం వచ్చే రెండు బాక్సులను ఉపయోగించాలని సూచించారు. ఎవరైనా డీజేలు పెడితే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.



# సురవరం సుధాకర్ రెడ్డి మృతికి సంతాపం

దేవరకొండ నీలగిరి వార్త



సిపిఐ అగ్ర నాయకులు,మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు.. నల్గొండ పార్లమెంట్ సభ్యునిగా రెండు పర్యాయాలు ఎన్నికైన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి నల్గొండ జిల్లా ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. నిబద్దత గల నాయకునిగా దేశ రాజకీయాల్లో తన దైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకున్ని కోల్పోయామని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని,సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు...

# శశికాంత్ పార్థివ దేహానికి నివాళులర్పించిన చెవిటి వెంకన్న యాదవ్

మద్దిరాల నీలగిరి వార్త ఆగస్టు 24

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మృతుడి పార్థివ దేహానికి నివాళులర్పించిన చెవిటి వెంకన్న యాదవ్ మద్దిరాల మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తడకమళ్ళ శశికాంత్ (36) శనివారం గుండెపోటుతో మృతి చెందారు విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ శశికాంత్ కుటుంబాన్ని పరామర్శించారు అలాగే శశికాంత్ పార్థివదేహానికి రేతినేని శ్రీనివాసరావు తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో ముఖ్యంగా చెవిటి వెంకన్నతో ఉన్న అనుబంధాన్ని గురించి ఆయన గుర్తు చేసుకున్నారు గ్రామస్తులకు అత్యంత సన్నిహితంగా ఉండే శశికాంత్ ను కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందని శశికాంత్ లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఈ సందర్భంగా వెంకన్న యాదవ్ తెలిపారు భవిష్యత్తులో శశికాంత్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా సహాయ సహకారాలను అందించనున్నట్లుగా చెప్పారు డబ్బు కళాకారుల ఆటపాటలు బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య శశికాంత్ అంతిమయాత్ర కొనసాగింది వెంకన్న యాదవ్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలేపాక రామచంద్రు కొండగడుపుల శ్రీకాంత్ నాగయ్య వల్లపు మహేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పార్టీ కి తీరని లోటు

నీలగిరి వార్త గరిడేపల్లి

సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. గరిడేపల్లి మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో కామ్రేడ్ సుధాకర్ రెడ్డి గార్కి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కామ్రేడ్ సుధాకర్ రెడ్డి గారు, సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడం తో పాటు, చట్ట సభలలో పోరాడినారని, ఆయన అన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, రైతు సంక్షోభం, కార్మికుల హక్కులు, వ్యక్తుల ఆర్థిక, సామాజిక హక్కుల రక్షణకు ఆయన జీవితం మొత్తం పోరాటం సాగించారని ఆయన అన్నారు. ముఖ్యంగా, 21 ఏళ్లకు ఓటు హక్కు ఉండేది దేశంలో రెండు దశాబ్దాల పాటు ఆయన 18 ఏళ్లకు ఓటు హక్కు కల్పించే విషయం తో పాటు,నిరుద్యోగ సమస్య నిర్మూలించి అర్హులు అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని, చేసిన ఉద్యమంలో కీలకంగా నిలిచి, యువజన, విద్యార్థుల రాజకీయ హక్కులకు గట్టిగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బిల్లా కనకయ్య,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, ప్రతాని సైదులు, %ూాౌఖీ% మండల కార్యదర్శి పంగ సైదులు, పంగ సైదయ్య, యాట సైదులు, ముండ్ల కోటయ్య తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించి, సంతాపం తెలియజేసినారు..



# సురవరం మరణం ఉద్యమాలకు తీరని లోటు

## గట్టుపల్ సిపిఐ ఆధ్వర్యంలో సురవరంకు ఘన నివాళులు

గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 23:

సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకరరెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ మండల కార్యదర్శి బీమనపల్లి రమేష్అన్నారు.సీపీఐ గట్టుప్పల మండల.సమితి ఆధ్వర్యంలో శనివారం గట్టుపల్ మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో సురవరం.చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ మాట్లాడుతూ సురవరం ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే తమ ఆత్మీయ నేత సురవరం మరణించిన వార్త తెలియడంతో సిపిఐ నాయకులు, పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాన్‌రేవ్‌పల్లిలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్‌రామ్‌రెడ్డి. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి స్వయాన సుధాకర్‌రెడ్డికి పెదనాన్న అవుతారన్నారు.ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా, అనంతరం కాలంలో ఎస్ఎఫ్, వైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారనీ తెలిపారు. ఆయన నేతృత్వంలో పనిచేసిన ఆనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు.సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్ధాటి, విషయ స్పష్టత కలిగిన వక్త. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ. గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారన్నారు. 2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ పార్టీ తరపున తెలియజేస్తున్నామన్నారు.కార్యక్రమంలో సిపిఐ. గ్రామ శాఖ కార్యదర్శి కారింగ్ శ్రీను. ఐత రాజు లక్ష్మయ్య చేనేత సంఘం జిల్లా అధ్యక్షులు ధనంజయ కట్ట రమేష్ దిలీప్తదితరులు పాల్గొన్నారు.



# స్వయం ఉపాధి కల్పన పై దివ్యాంగులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్

## దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పన కొరకు మంజూరైన యూనిట్ గ్రాంట్ పత్రాలను అందజేసిన ఎంపీడీవో

**నీలగిరి వార్త / మిర్యాలగూడ/ ఆగస్టు 23**

మిర్యాలగూడ మండల సమైక్య కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పన పై అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శేషగిరి శర్మ హాజరై దివ్యంగ అభ్యర్థులకు బెన్ఫిషరీ గ్రాంట్ పత్రాలను అందించారు అనంతరం శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పన కోసం నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమం దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు అదేవిధంగా దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా స్వయంగా తమ వ్యాపారాన్ని తామే చేసుకునే విధంగా దోహదపడుతుందన్నారు రెడ్డీస్ ల్యాబ్ ఫౌండేషన్ వారు దివ్యాంగుల స్వయం ఉపాధి కల్పన కొరకు మండలాన్ని యూనిట్గా తీసుకొని వివిధ గ్రామాల నుండి అర్హులైన 16 మంది దివ్యాంగ అభ్యర్థులను ఎంపిక చేసి వారు వ్యాపారాలు చేసుకుంటూ అభివృద్ధి చెందడానికి ఒక్కొక్క అభ్యర్థికి 25వేల రూపాయల విలువచేసే కుట్టు మిషన్లు పిండి మిల్లులు మరికొన్ని యూనిట్లను డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ వారు అందించడం చాలా అభినందించదగ్గ విషయం అన్నారు సమాజంలో అన్ని బాగుండి కూడా ఏమీ చేయకుండా ఇతరులపై ఆధారపడి బ్రతికేవారు ఉన్న ఈ రోజుల్లో దివ్యాంగులు తమ సొంత వ్యాపారంపై అభివృద్ధి చెందాలనే ఆలోచనతో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగ మిత్రులను అభినందిస్తున్నా మన్నారు అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న దివ్యాంగ



అభ్యర్థులకు బెనిఫిషరీ యూనిట్ గ్రాండ్ పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డైరెక్టర్ పిఎన్ శ్రీనివాస్ దివ్యాంగులకు శిక్షణ తరగతులు నిర్వహించిన అనంతరం వ్యాపార అభివృద్ధికి కావలసిన మెలుకువల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరి శర్మ డిపిఎం రామలింగయ్య సిడిపిఓ మమత ఏపిఎం దిలీప్ కుమార్ డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డైరెక్టర్ పిఎన్ శ్రీనివాస్ టెరిటరీ హెడ్ సాయితేజ క్లస్టర్ కోఆర్డినేటర్స్ ఓం ప్రకాష్ మహేష్ మణికంఠ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ డిప్యూటేషన్ ఉపసంహరించుకోవాలి

## - టీ.ఎస్ యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ

**నాంపల్లి నీలగిరి వార్త ఆగస్టు 23,**

గత కొన్ని రోజులుగా అక్రమంగా మండలంలోని నర్సింలగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తన విధులకు ఎగనామ పెట్టి జీ.వో నెంబర్. 25 కు వ్యతిరేకంగా మునుగోడు మండలంలోని పులిపలుపుల పాఠశాలకు అక్రమంగా అనారోగ్యం పేరుతో డిప్యూటేషన్ వేయించుకు న్నారని జిల్లా కార్యదర్శి గేర నరసింహ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయమై అక్రమ డిప్యూటేషన్ పేరుతో ప్రతిరోజు ఈ వార్తను ప్రచురిస్తూ వెలుగులోకి తెచ్చారనీ, నర్సింలగూడెం మాజీ సర్పంచ్, యువజన సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు నాంపల్లి మండల విద్యాధికారి మల్లికార్జున్ రావు కి మరియు కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు అజయ్ కుమార్ కి వినతి పత్రాలు ఇచ్చి వేతనం నిలుపుదల చేయాలని కోరడం జరిగిందని, ఆ గ్రామస్తులు ఆ పాఠశాలను రక్షించుకోవడం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచితవిద్యను అందించడం కొరకు ప్రభుత్వం ఒక ప్రక్క కృషి చేస్తూ ఉంటే, మండలవిద్యాధికారి మాత్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీ.వో నెంబర్ 25 కు విరుద్ధంగా నాంపల్లి మండలంలోని నర్సింలగూడెం లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలును వేరే మండలానికి డిప్యూటేషన్ వేయడం శోషనీయమని, టీ.ఎస్.యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ, గ్రామస్తులు కూడా పోరాటం చేస్తున్నప్పటికీ ప్రధానోపాధ్యాయురాలును మాత్రం అధికారులు నరసింహులుగూడానికి పంపలేదని, ఈ విషయానికి స్పందిస్తూ టీ.ఎస్.యు.టి.ఎఫ్ నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మూడు దశల పోరాటాన్ని తీసుకోవడం జరిగిందని మొదట ఆ ప్రధానోపాధ్యాయురాలు నిబంధనలకు విరుద్ధంగా వేరే మండలానికి వెళ్లినందున ఆమె యొక్క వేతనం నిలుపుదల చేయాలని మండల విద్యాధికారి మరియు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల గార్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. వారు స్పందించకపోవడంతో జిల్లా కార్యదర్శి గేర నరసింహ ఆధ్వర్యంలో తేదీ: 5.8.2025 న జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ని కలిసి మునుగోడు మండలంలోని పులిపలుపుల పాఠశాలకు (జీ.వో నెంబర 25) అమల్లో భాగంగా పలివెల పాఠశాల ఉపాధ్యాయుని ఒకరిని వర్క్ అడ్జస్మెంట్ లో పులిపలుపుల పాఠశాలలో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది. కానీ పులిపలుపుల పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు మాకు అవసరం లేదని అతని వెనుకకు పంపించారు. (జీ.వో నెంబర్: 25) ప్రకారం మునుగోడు మండలం లోని పలివెల పాఠశాల ఉపాధ్యాయుడు పులిపలుపులలో పని చేయాలి కానీ అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా మండలంలోని నర్సింహుల గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలే మా పాఠశాలలో విధులు నిర్వహించాలని పులిపలుపుల ప్రధానోపాధ్యాయురాలు అనడం అర్థరహితంగా ఉన్నదని, కలెక్టర్ ఆర్డర్ ను ఉల్లంఘించిన ఆమెపై చర్యలు తీసుకోవాలని తేదీ: 08.08.2025. సాయంత్రం 8:30 గంటలకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని కలవడం జరిగిందని అక్రమ డిప్యూటేషన్ గురించి వారితో చెప్పి వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగింది మండల విద్యాధికారి రోజు ఏదో ఒక పాఠశాల నుండి ఒకరిని డిప్యూటేషన్ వేస్తూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని, శనివారం కూడా పెద్దాపురం పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయురాలుకు అక్రమంగా డిప్యూటేషన్ వేశారని ఆ ఉపాధ్యాయురాలు సేవలు పెద్దాపురంలో అవసరమని, మొత్తం మీద నరసింహుల గూడెంలో పనిచేస్తున్న ఉపాధ్యాయు రాలును వెనుకకు తీసుకురాక ఇన్ని తప్పుడు విధానాలకు పాల్పడుతున్నారని, ఇప్పటికైనా నాంపల్లి మండలంలోనీ నర్సింలగూడెం పాఠశాలకు ఏ ఒక్క ఉపాధ్యాయుడు కూడా నర్సింహులగూడెం డిప్యూటేషన్ పోవడానికి సిద్ధంగా లేరని ఆమెకు ఇచ్చిన ఆర్డర్ వెనుకకు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతిరోజు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో అక్రమ డిప్యూటేషన్ అనే పేరుతో కలెక్టర్ జిల్లా విద్యాశాఖాధికారి ఏమాత్రం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని, ఇది ఏమాత్రం విద్యా



వ్యవస్థకు ఆరోగ్యకరం కాదని, విద్యార్థులు ఉన్నచోట ఉపాధ్యాయులు ఉండాలి కానీ విద్యార్థులు లేని చోట నిబంధనలకు విరుద్ధంగా, ఉపాధ్యాయుల యొక్క సొంత ప్రయోజనాల కోసం వారికి దగ్గరగా ఉన్న చోటును రాజకీయ నాయకుల ప్రమేయంతో వేయడం అనేది విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడమే అవుతుందని, వెంటనే జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిగారు వెంటనే స్పందించి అక్రమంగా పులిపలుపుల లో విధులు నిర్వహిస్తున్న ఆ ప్రధానో పాధ్యాయు రాలును నరసింహులు గూడెం పాఠశాలకు పంపించి విద్యార్థుల మరియు తల్లిదండ్రుల కోరికను నెరవేర్చాలని వారు జిల్లా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు జింకల సత్యనారాయణ, కస్పరాజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 23**

మునగాల:మండల పరిధిలోని రేపాల నుండి మాధవరం మరియు రేపాల నుండి కలకోవా డొంక మార్గాలకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కీ రేపాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ సర్పంచ్ బెజవాడ కృష్ణయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని, అతి త్వరలో సంబంధిత అధికారులతో చర్చించి,రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారని తెలియజేశారు. అలాగే రేపాల గ్రామంలో నెలకొని ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లినట్లు కృష్ణయ్య తెలియజేశారు.



# ఎన్ ఎఫ్ బి ఎఫ్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలి తహ సీల్దార్

**నాంపల్లి నీలగిరి వార్త ఆగస్టు 23,**



జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ఎన్ ఎఫ్ బి ఎఫ్,18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్యన కుటుంబ పెద్ద మరణించి ఉండి కుటుంబాన్ని పోషించే బాధ్యత మహిళ కుటుంబానికి ఎన్ ఎఫ్ బి ఎఫ్ పథకం కింద ఇరవై వేలు ప్రయోజనం కొరకు అర్హులు చనిపోయిన వ్యక్తి 12 .04.2017 తర్వాత చనిపోయి ఉండాలి మరణ ధ్రువీకరణ పత్రం సంవత్సరానికి ఆదాయము 60 వేల లోపు ఉండాలి బ్యాంకు ఎకౌంటు ఆధార్ కార్డు రేషన్ కార్డు జతపరూచాలి ఇట్టి అవకాశాన్ని స్వదినియోగం చేసుకోవాలని తహసీల్దారు గోగులోతు దేవాసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ట్రాఫిక్ తో నో ఫికర్ అనిపిస్తున్న సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

- ట్రాఫిక్ నియంత్రణకు వేగం తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు
- సిగ్నల్స్ లేని పేట కు తానే సిగ్నల్ గా మారాడు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**



ఎస్ ఐ సాయిరాం ఉంటే ట్రాఫిక్ తో నో ఫికర్ అని ఆయన తీసుకునే చర్యలు అలా ఉంటాయని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఎస్ఐగా సాయిరాం వచ్చిన నాటి నుంచి తన్నదైన పందాలో నిత్యం శ్రమిస్తూ ఎప్పటికప్పుడు సిబ్బందికి సూచనలు చేస్తూ సిగ్నల్స్ లేని సూర్యాపేటకు తానే సిగ్నల్ గా మారాడు. ప్రజలను ప్రమాదాల నుంచి కాపాడేందుకు త్వరితగతిన గమ్యాన్ని చేర్చేందుకు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారిపై ఏ ఒక్క దగ్గర కూడా స్పీడ్ బ్రేకర్లు లేవని గుర్తించడంతో పాటు తానే స్వయంగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడంతో ప్రజల మన్ననలు పొందుతున్నారు. అలాగే పట్టణంలోని 60 ఫీట్ల రోడ్లో నిత్యం కళాశాలలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను, తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని ఆ రోడ్డులో కూడా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థుల నుంచి తల్లిదండ్రుల నుంచి హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. మందుబాబులకు, వాహన కాగితాలు లేని వారికి చాలానాలు రాయడమే మా పని కాదని ప్రమాదాల నుంచి ప్రజలను రక్షించడం కూడా మా బాధ్యతని బాధ్యతగా తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సాయి రాం కు సూర్యాపేట ప్రజానీకం సలాం కొడుతుంది.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి కి సంతాపం

**నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం , సూర్యాపేట జిల్లా**

సీ.పీ.ఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి కి విప్లవ జోహార్లు వారి మృతి యావత్ భారతదేశ వామపక్షాల నేతలు కు ఉద్యమాలకు తీరని లోటు, కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా, భారత కమ్యూనిస్టు పార్టీ, సిపిఐ, జాతీయ కార్యదర్శిగా, రెండు పర్యాలు, నల్లగొండ పార్లమెంటు సభ్యులుగ ఎం పీ గా నిస్వార్థంగా ప్రజా సేవలు అందించారు, అనర్గళంగా, ప్రజా సమస్యలపై, వారి వాగ్దాటిని, దశాబ్దాల కాలం పాటు, వినిపించారు, కమ్యూనిస్టు, మార్క్సిస్టు, మేధావిగా, ఈ దేశంలో, ఆయనను కొనియాడారు, ఎంత ఎదిగిన , ఒదిగి ఉండే తత్వం, ఆయన స్వభావం, ఎప్పుడు మన కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారా అనేవారు, అలాంటి మహా నాయకుడు, మనం నుండి దూరమై నందుకు, వారికి చిలుకూరు మండలం బేతవోలు గ్రామాల సి.పి.ఐ పార్టీ పక్షాన, విప్లవ జోహార్లు అర్పిస్తున్నాం,...



# చిలుకూరు మండల లో బీ టీ రోడ్డు శంఖుస్థాపన

**నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం , సూర్యాపేట జిల్లా .**

చిలుకూరు గ్రామంలోని 167 నేషనల్ హైవే నుండి జానకి నగర్ గ్రామానికి బీటీ రోడ్డు కోటి 8 లక్షలతో నిర్మాణం చేయుటకు గాను గౌరవనీయులైన కోదాడ శాసనసభ్యురాలు ఎం పద్మావతి రెడ్డి గారు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో యడవల్లి పుల్లారావు, చిలుకూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొల్లూరు నాగయ్య, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు..



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి : బీమ్ సింగ్

**నాంపల్లి నీలగిరి వార్త ఆగస్టు 23,**





విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని ఇంటర్ బోర్డు అధికారి , నల్గొండ జిల్లా పరిశీలకులు భీమ్ సింగ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులతో ముఖాముఖిగా చర్చించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు ఇంటర్ బోర్డు కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ వహించారని పేర్కొన్నారు. కళాశాలకు కావలసిన నిధులను మంజూరు చేశారన్నారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో నీట్, ఎప్ సెట్, క్లాట్ తరగతులను ప్రారంభించారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు... కళాశాల సమయానికి అనుకూలంగా విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ అధికారులను కోరనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో త్వరలో 100 కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం స్వచ్ఛంద సేవ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో ప్రభుత్వ కళాశాలను కూడా తప్పకుండా చేర్చుతామన్నారు. అనంతరం విద్యార్థులకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం ఆయనను ఘనంగా సన్మానించారు.. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంధం మోహన్ రావు అధ్యాపకులు రజనీకాంత్, శ్రీనివాస్, ముత్యాలు, సైదయ్య, బ్రహ్మచారి ,లోకేష్ , మధుసూదన్ , సృజన్ కుమార్ , రజియా సుల్తానా ,నరసింహ, శివ తదితరులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి మృతి భారతదేశానికి తీరనిలోటు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 23**

మునగాల: సురవరం సుధాకర్ రెడ్డి మృతి భారతదేశానికి తీరనిలోటు అని సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు. శనివారం చిల్లంచర్ల రఘునాథం స్మారక భవనం, సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో ఉద్యమం బాట పట్టి విద్యార్థి నాయకుడిగా యువజన సంఘం నాయకుడిగా, భారత కమ్యూనిస్టు పార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యుడిగా సురవరం సుధాకర్రెడ్డి పేద ప్రజల కోసం పనిచేశారని అన్నారు. సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడంతో పాటు చట్ట సభలలో పోరాడారని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు చిన్న రామయ్య, రాఘవరెడ్డి, శ్రీను, తండు శ్రీను, సిపిఎం మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు, చందా చంద్రయ్య, బచ్చలకూరి స్వరాజ్యం, బిఆర్ఎస్ నాయకులు కందిబండ సత్యనారాయణ, ఉడుం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల యుగంధర్ రెడ్డి,కాసర్ల వెంకట్, కె ఆర్ ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, పాల్గొన్నారు.



# బ్యాగ్‌లెస్ డేను తప్పనిసరిగా నిర్వహించాలి - డీఈఓ నాగ పద్మజా

**ముదిగొండ, నీలగిరి వార్త ఆగస్టు 23 :**

ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) నాగ పద్మజా శనివారం ముదిగొండ మండలంలోని జడ్పీహెచ్ఎస్ ముదిగొండ, ఎంపీపీ స్కూల్ మేడిపల్లి మరియు మండల వనరుల కేంద్రం (ఎంఆర్సీ)లను సందర్శించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ప్రతినెల నాలుగో శనివారం "బ్యాగ్‌లెస్ డే"ను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు, పుస్తకాల భారం తగ్గించేందుకు బ్యాగ్‌లెస్ డే ఎంత ఉపయోగకరమో ఉపాధ్యాయులకు వివరించారు.అలాగే ఎంఆర్సీ ఆధార్ సెంటర్‌లో పిల్లల ఆధార్ అప్డేట్ విధానాన్ని పరిశీలించారు. మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయుల ఎఫ్.ఆర్.ఎస్ మరియు ఆన్లైన్ స్టేటస్ వివరాలను కూడా సమీక్షించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



# అప్పగించిన పనులను సమర్థవంతంగా చేయాలి

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పోలీస్ అధికారులకు అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సింగ్ తెలియజేశారు. హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్ స్పెక్టర్లు పదోన్నతి పొందిన రమేష్, కుమార్ స్వామి శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్ర చిహ్నాలు అలంకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల నమ్మకానికి తగ్గట్లుగా పనిచేసి ప్రజల అభిమానాన్ని పొందాలని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి. సి. ఆర్. బి ఏసీపీ డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.




# రాష్ట్ర స్థాయి ఉత్తమ ఫోటో జర్నలిస్ట్ ఎంపికైన ప్రతాప్ ను సన్మానించిన కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు మహమ్మద్ అయుబ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్ట్ లకు రాష్ట్ర స్థాహి ఉత్తమ ఫొటో గ్రాఫర్ లకు ఎంపిక చేయడం జరిగింది ప్రభుత్వం ప్రజలకు చేసె పథకాల పై అవగాహనా కలిపించే సృజనత్ మాకా కలిపించే ఫోటోలను ఎంపిక చేసారు దీనిలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకంకూ చెందిన ప్రతాప్ ఫోటో జర్నలిస్ట్ కి రాష్ట్ర స్థాహి ఉత్తమ ఫోటో గ్రాఫర్ గా అవార్డ్ ఇవ్వడం జరిగింది. వారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అయూబ్ శాలువా కప్పి సన్మానించినరు ఈ కార్యక్రమం లో పాపని భాస్కర్. కుచన రవి. అమృత రావు. ఐత క్రాంతి. కిన్నెర రవి. తదితరులు పాల్గొన్నారు.



# విశ్వకర్మ జాతీయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ జాతీయ సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్ లో నిర్వహించే శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహో త్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలలో కృషిచేసిన వారి నుండి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నామని కార్యక్రమ నిర్వహణ కమిటీ సలహాదారులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,చైర్మన్ పోలోజు రాజ్ కుమార్,గౌరవ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,సలహాదారులు డాక్టర్ వలబోజు మోహన్ రావు,తుమ్మనపల్లి పూర్ణచందర్,కో చైర్మన్ అద్దంకి నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం సెప్టెంబర్ 21న హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9640771008 నెంబర్ లో సంప్రదించలన్నారు.

# ఇళ్లపై నుంచి విద్యుత్ లైన్లు త్వరలో మార్పు - విద్యుత్ శాఖ హామీ

**ముదిగొండ, నీలగిరి వార్త ఆగస్టు 23 :**

ముదిగొండ మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఎస్సీ, బీసీ కాలనీ ఇళ్లపై నుంచి వెళు తున్న 11 కేవీ విద్యుత్ లైన్లను తొలగించి మరొక మార్గంలో మార్చే పనులు త్వరలో ప్రారంభమవనున్నాయి.ఇందుకు సంబంధించి స్థానికులు ప్రజావాణి ద్వారా చేసిన ఫిర్యాదుపై విద్యుత్ శాఖ అంచనాలు వేసి, ముదిగొండ%–%గోకినపల్లి రహదారి వెంబడి లైన్ వేయడానికి అనుమతులు ఇచ్చింది. పనులు మొదలైనప్పటికీ రహదారి పక్కన ఉన్న కొంతమంది వినియోగదారులు అభ్యంతరం చెప్పడంతో లైన్ మార్పు నిలిచిపోయింది.తాజాగా తిరిగి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, డివిజనల్ ఇంజనీర్ సీహెచ్. నాగేశ్వరరావు, ఆర్అండ్బీ విభాగం ఈఈతో పాటు స్థానిక ఏఈ, ఏడిఈలు గ్రామానికి వచ్చి ప్రజలతో చర్చించారు.రోడ్డు వెడల్పు పనులను పరిశీలించి, వీలైనంత త్వరగా ఇళ్లపై నుంచి విద్యుత్ లైన్ మారుస్తామని సూపరింటెండింగ్ ఇంజనీర్ హామీ ఇచ్చారు. ఈ పనులు సాఫీగా సాగేందుకు స్థానికులు సహకరించాలని ముదిగొండ ఏఈ బి. రామకృష్ణారావు కోరారు.




# కేయూ బిసి సెల్ డైరెక్టర్ గా డా:బి సతీష్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కాకతీయ విశ్వవిద్యాలయం బీసీ సెల్ డైరెక్టర్ గా జియాలజీ విభాగం కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బుడిగే సతీష్ బాధ్యతలు స్వీకరించారు

ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయం రీజిస్టార్ ఆచార్య వి రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారుఇప్పటివరకు బాధ్యతలను నిర్వహించిన మాజీ డైరెక్టర్ డా:ఆకుతోట శ్రీనివాసులు నుండి డా: బుడిగేసతీష్ బాధ్యతలు తీసుకున్నారుసతీష్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు డైరెక్టర్ బాధ్యతలు తీసుకున్న సతీష్ కు రిజిస్ట్రార్ వి రామచంద్రం ప్రొఫెసర్లు మల్లికార్జున్రెడ్డి మల్లారెడ్డి ఈసం నారాయణ ఇస్తారి కాంట్రాక్టర్ అధ్యాపకులు డా: గడ్డకృష్ణ డా: బ్రహ్మం డా: సాదు రాజేష్ డా కనకయ్య డా గోపీనాథ్ డా:సిలువేర్ రాజ్ కుమార్ డా:మామిడాలలింగయ్య .గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లగాని యాదగిరి గౌడ్ బి ఆర్ ఎస్ వి హనుమకొండ జిల్లా అధ్యక్షులు డా:ఆరూరి రంజిత్ మరియు రీసెర్చ్ స్కాలర్స్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ సతీష్ కి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



# అంగన్వాడి లోని చిన్నారులకు ఆటల పోటీలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా శనివారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని సుందరయ్య నగర్ అంగన్వాడి కేంద్రంలో ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఐదు నెలల నుండి ఐదు సంవత్సరాలలోపు వయసుగల చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన డి డబ్ల్యూ ఓ రాజమణి మాట్లాడుతూ ఆటల ద్వారా పిల్లలలో శారీరక మానసిక ఎదుగుదలతో పాటు స్నేహ సంబంధాలు ఏర్పడతాయని అన్నారు. పిల్లలు ఆటలలో పాల్గొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య సిడిపిఓ విద్య డీఎస్ఓ సత్యవాణి సూపర్వైజర్ జక్కుల లావణ్య అంగన్వాడి టీచర్లు ఆయాలు తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాలలో సదుపాయాలపై తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ

**ముదిగొండ, నీలగిరి వార్త ఆగస్టు 23 :**

ముదిగొండ తహసీల్దార్ కొక్కుల సునీతా ఎలిజబెత్ శనివారం మధిర మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామ సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/కళాశాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె వంటగది, భోజనశాల, హాస్టల్ గదులను పర్యవేక్షించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన, పౌష్టిక ఆహారం అందుతున్నదా లేదా అని స్వయంగా చూసి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఉపాధ్యాయుల బోధన, పాఠశాల వాతావరణం, సిబ్బంది పనితీరుపై కూడా విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.తరువాత కళాశాల ప్రిన్సిపాల్ అయినాల సైదుతో మాట్లాడిన తహసీల్దార్ సునీతా ఎలిజబెత్, "ప్రభుత్వం గురుకుల పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం మౌలిక వసతులు, మంచి విద్యా వాతావరణం కల్పిస్తోంది. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం లేదా నిరాదరణ సహించం. మెనూ ప్రకారం ఆహారం అందించకపోతే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటాం. సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.విద్యార్థులకు ఎప్పటికప్పుడు అండగా ఉంటామని, ఏ సమస్య వచ్చినా భయపడకుండా తమ దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు.



# రైతులు ఆందోళన అవసరం లేదు యూరియా సమృద్ధిగా ఉంది

## - వ్యవసాయ అధికారి సరిత

**ముదిగొండ, నీలగిరి వార్త ఆగస్టు 23 :**



ముదిగొండ మండలంలో యూరియా కొరతలేదని మండల వ్యవసాయ అధికారి ఏవో సరిత తెలిపారు. ఇప్పటివరకు మండలానికి 830 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా, రైతులు 790 మెట్రిక్ టన్నులు వినియోగించుకున్నారని, ఇంకా 40 మెట్రిక్ టన్నులు సొసైటీలు మరియు ప్రైవేట్ డీలర్ షాపుల్లో అందుబాటులో ఉన్నాయని ఆమె చెప్పారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, యూరియాను సక్రమంగా వినియోగించుకోవాలని సరిత సూచించారు. అవసరానికి తగ్గట్టుగా ఎరువులు అందుబాటులో ఉంటాయని, ఎవరూ నిల్వలు చేసి కష్టాలు పెట్టొద్దని హెచ్చరించారు.

# జాతీయ స్పేస్ డే కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జాతీయ స్పేస్ డే సందర్భంగా వరంగల్ మామునూరు లోని జవహర్ నవోదయ పాఠశాలలో ఏర్పాటు చేసిన వేడుకలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ అంతరిక్షం మానవ జాతి భవిష్యత్తుకు నూతన అవకాశాలను అందిస్తుందన్నారు. ఉపగ్రహాలు, రాకెట్లు, అంతరిక్ష పరిశోధనలతో విజ్ఞాన శాస్త్రం ప్రపంచాన్ని కొత్త దిశలో నడిపిస్తోందన్నారు. ఈ తరహా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో భారతదేశం ముందంజలో ఉందని తెలియజేశారు. భారత వ్యోమగామి శుభాన్షు శు క్లాభారత్ తరఫున అంతరిక్షం చేరుకుని అరుదైన రికార్డ్ సాధించారని పేర్కొన్నారు. విద్యార్థుల వారి మనసులో ఉన్న కలల కోసం కష్టపడితేనే అవి నిజమవుతాయని అన్నారు. విద్యార్థులు ప్రశ్నించడం నేర్చుకోవాలి, ప్రశ్నలు అడగకుండా విజ్ఞానం పెరగదన్నారు. విద్యార్థులు కూడా శాస్త్ర సాంకేతికపై ఆసక్తి పెంచుకుని, కృషి, క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్తులో శాస్త్రవేత్తలు, పరిశోధకులు, అంతరిక్షయాత్రికులుగా నిలువగలరని పేర్కొన్నారు.

అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్యగారు విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించి వారిని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో విజ్ఞానపరమైన ఆలోచనలను పెంచి, కొత్త ఆవిష్కరణలతో విద్యార్థులు ముందుకు వెళ్ళడానికి దోహదపడతాయని ఎంపీ అన్నారు. ఈ కార్యక్రమంలో నవోదయ ప్రిన్సిపాల్ పూర్ణిమా, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 40వ డివిజన్లో ఉచిత వైద్య శిబిరం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




ఇటీవల కురిసిన వర్షం వలన డివిజన్లో అనేకమంది ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నందున అట్టివారికి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడుతుందని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు శనివారం రోజున ఉర్సు కుమ్మరి సంగం భవనంలో రంగశాయి పేట ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి రమ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి పాల్గొని రోగులకు మందులను అందజేశారు నేటి రోజులలో అనేకమంది ప్రజలు రోగాల బారినపడి సరియైన వైద్యం లేక ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వ్యక్తులు ఆరోగ్యంగా ఉండుటకు డాక్టర్లు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి రమ్య మాట్లాడుతూ ఎవరైనా అనారోగ్యమునకు గురైన వెంటనే అందుబాటులో ఉన్న డాక్టర్ల వద్ద వైద్యం పొందాలన్నారు ఉచిత వైద్య శిబిరంలో బీపీ షుగర్ టెస్టులతో పాటు వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు ఉచిత వైద్య శిబిరంలో పరీక్షల ద్వారా ఆరుగురికి జ్వరం ఉన్నట్టు నిర్ధారించడం అయినది ఓపి 52 మంది 46 మంది ల్యాబ్ టెస్టులు చేసుకున్నారు ఇట్టి ఉచిత వైద్య శిబిరంలో సి ఓ ఏ సుజాత ఎల్ టి ప్రవీణ్ ఏఎన్ఎం భాగ్యలక్ష్మి గౌస్ ఆశా వర్కర్లు బి సునీత పి అనితలు ఆవు నూరి నాగరాజు జవాన్ ఆదాం లు ఉన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్. హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల కలెక్టర్లు, జీడబ్ల్యూఎంసి కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు, సమన్వయ సమావేశం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శనివారం కాకతీయ యూనివర్సిటీ సమావేశ మందిరంలో వరంగల్ పోలీస్ కమిషనట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు, జి డబ్ల్యు ఎం సి కమిషనర్, సంబంధిత శాఖ అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ, హిందూ ధర్మ పరిషత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు పోటీ తత్వంతో కాకుండా భక్తి భావంతో నిర్వహించాలని తెలిపారు. గణేష్ మండపాలకు విద్యుత్ శాఖ నుండి అనుమతులు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా గణేష్ మండళ్ల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. వాతావరణం కలుషితం కాకుండా ఉండేందుకు మట్టి వినాయకులు ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలని, నవరాత్రి ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునేలా ఏర్పాట్లను చేసుకోవాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులను కోరారు. గత ఉత్సవాలు అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసువారితో సహకరించాలని కోరారు. గతంలో ఏర్పాటు చేసిన ఉత్సవ మండపాలకు ఎటువంటి అంతరాయం కలిగించకూడదని అదేవిధంగా ఏర్పాటు చేయడం మండపాలు భూతగాదాలు, వివాదమయ్యే ప్రదేశాలలో అనుమతులు ఇవ్వకూడదని పోలీసులకు సూచించారు. డీజే సౌండ్ సిస్టం అనుమతించకూడదని, మండళ్లు ఏర్పాటు చేసిన చోట్ల, సౌండ్ సిస్టం, నిమజ్జన సమయంలో భక్తి భావనతో కూడిన పాటలను మాత్రమే వేసే విధంగా చూడాలని కోరారు. గణేష్ నిమజ్జనం, మిలాద్ – ఉన్ –నబి ఒకెరోజు రావడం వలన ఎటువంటి మతసామరస్య దెబ్బతినకుండా ఉండేవిధంగా ముస్లిం సోదరులు సహకరించాలని కోరారు. ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా ఉత్సవాల నిర్వహించుకోవాలని కోరారు. నిమజ్జనోత్సవం అప్పుడు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని, బారికేడ్ల ను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన ప్రదేశాల వద్ద చేపట్టాల్సిన చర్యలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు.

ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టరు స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా పరిధిలో 12 నిమజ్జనం ప్రదేశాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకుగాను అధికారులు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని పారిశుధ్యం మండపాల వద్ద నిమజ్జన ప్రదేశాల్లో విద్యుత్తు ఏర్పాటు, క్రేన్లు ఎటువంటి దురదృష్టకర సంఘటన ల జరగకుండా ఉండేందుకుగాను ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా భారీకేడ్ల ఏర్పాటు, మత్స్య శాఖ ద్వారా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయడం




జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. నిమజ్జనోత్సవం సందర్భంగా చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ శాఖల అధికారులను సమన్వయం చేస్తూ ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకునేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌లి మాట్లాడుతూ జనగామ జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో 35 వరకు చెరువులు జిల్లావ్యాప్తంగా ఉన్నాయని అన్నారు. పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేలా కృషి చేస్తామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌లి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని గణేష్ నిమజ్జన ప్రదేశంలో ముఖ్యంగా చిన్న వడ్డేపల్లి, పద్మాక్షి టెంపుల్ మున్నగు వరంగల్ జిల్లా పరిధిలో 15, హనుమకొండ జిల్లా పరిధిలో 12, నిమజ్జన ప్రదేశాలలో వివిధ పనులు నిర్వహణకు గాను 18 లక్షలు రూపాయలు కేటాయించడం జరిగిందని, మూడు విడతల శానిటేషన్ తాగునీటి సౌకర్యం చెరువులో గుర్రపు డెక్కలను తొలగించడం సిబ్బందికి భోజన సౌకర్యం ఏర్పాటు, హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం విగ్రహాల నిమజ్జనానికి ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు క్రెన్లను తగినంత ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల ఆదనపు కలెక్టర్లు, డీసీపీలు, ఏసీపీలు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 40 డివిజన్లో శిథిలావస్థలో ఉన్న కరెంటు స్తంభాలను పరిశీలించిన

## - విద్యుత్ శాఖ సిబ్బంది స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

40 డివిజన్లో శిథిలావస్థలో ఉన్న కరెంటు పోల్స్ తుప్పు పట్టిన ఇనుప స్తంభములు పలు స్తంభాలకు విద్యుత్ వైర్లు ఊగలాడటం విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా 15 రోజులలోపు విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తానని శంభునిపేట ఏ డి ఈ పాలడుగు చంద్రమౌళి అన్నారు శనివారం రోజున 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవితో కలిసి ఏడిఈ పాలడుగు చంద్రమౌళి ఏఈ రవికుమార్ ఏఈ సంపత్ లైన్మెన్ లతో కలిసి డివిజన్లో పర్యటించినరు గత కాలంలో వేసిన ఇనుప స్థంబములు తృప్పుపట్టినవని కొన్ని స్తంభములు వంగినవని విద్యుత్తు తీగలు కిందికి వేలాడుతున్నవని తరచుగా కరెంట్ సరఫరా నిలిచిపోతుందని కార్పొరేటర్ మరుపల్ల రవి ఈనెల 20వ తారీఖున బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ ఒకటో తారీఖున సబ్ స్టేషన్ల ముందు ధర్నా చేప డుతామని హెచ్చరించినందున విద్యుత్ అధికారులు స్పందించి ఈరోజు విచ్చేసి స్తంభాలను పరిశీలించడం జరిగిందన్నారు సబ్ స్టేషన్ ముందు ధర్నా చేపడతామని ప్రకటించగానే అధికారులు విచ్చేసి విద్యుత్ పనులు చేపడతామని తెలిపినందుకు విద్యుత్ అధికారులను కార్పొరేటర్ మరుపల్ల రవి అభినందనలు తెలిపినారు డివిజన్లో పర్యటించిన వారు ఏఈ రవికుమార్ ఏఈ దేవరాయ సంపత్ పెనతల రాజశేఖర్ కోడెం సాంబయ్య చెరుకు నరేష్ కాంట్రాక్టర్ సంపత్ రావు లు ఉన్నారు.



# నిర్దేశిత గడువు లోగా స్మార్ట్ సిటీ మిషన్ పనులు పూర్తి చేయాలి

## - నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నిర్దేశిత గడువు లోగా స్మార్ట్ సిటీ మిషన్ పనులు పూర్తి చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఇంజనీరింగ్ స్మార్ట్ సిటీ ప్రతినిధుల ను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో నిర్వహించిన స్మార్ట్ సిటీ మిషన్ కు చెందిన అభివృద్ధి పనుల పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ మిషన్ లో భాగంగా నగర అభివృద్ధికి కొనసాగుతున్న ఫీనిషింగ్ స్టేజిలో ఉన్న పనులైన భద్రకాళి బండ్, వడ్డేపల్లి బండ్, ఉర్సు రంగసముద్రం అభివృద్ధి పనులు, గ్రాండ్ ఎంట్రన్స్, ఫూట్ పాట్ తదితర పనులలో వేగం పెంచి అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు మాధవి లత తో పాటు డిఈ లు ఏఈ లు స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి, బాబులాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ పద్మశాలి సంఘం జిల్లా కార్యాలయం లో లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో జిల్లా సమావేశం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం వరంగల్ పోచమ్మ మైదానంలోని వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు లయన్ ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వరంగల్ నివాసి అయినా రుద్ర వికాస్ ప్రమాదవశాస్తూ విద్యుత్ ఘాతంతో మరణించాడు కొంతకాలం కింద ఇతని తండ్రి కూడా మరణించారు ఇద్దరు మరణించడంతో ఆ కుటుంబం నిరాశలై తల్లి భార్య వితంతువులు ఇబ్బందులు పడుతున్నారు సంగతి సంగం దృష్టికి రావడంతో వెంటనే స్పందించిన సంఘ సభ్యులు ఆ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే కోటి రూపాయలు ఆర్థిక సాయం అందించాలని రుద్ర వికాస్ భార్యకు ఇందిరా మిల్లు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి కలగజేసుకొని వెంటనే సాయం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్, జిల్ జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్, గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు, డి ఎస్ మూర్తి, గుండేటి నరేందర్, గోరంట్ల రాజు, చిప్ప వెంకటేశ్వర్లు, బేతి అశోక్ బాబు, గోనెకొండ సుధాకర్, బైరి శ్యాంసుందర్, గుండు కామేశ్వర్, తుమ్మ రమేష్, వంగరి సూర్యనారాయణ, నందాల చందర్ బాబు, మార్గం ఎల్లయ్య, బైరి మురలీకృష్ణ, తాళ్ల సమ్మయ్య, ధర్మపురి రాజా గోవిందు, కుడికాల మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.



# నేల కొరిగిన ఎర్ర సూరీడు

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) చరిత్ర లో ఓ ధ్రువ తార నేల కొరిగింది. గత రాత్రి స్వర్గస్తుడైన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చోడవరం కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘాలు శనివారం జోహార్లు అర్పించారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద కార్మిక కర్షక నేత రెడ్డిపల్లి ఆధ్వర్యంలో అనుబంధ ప్రజా కమ్యూనిస్ట్ మహిళా సంఘాలు ఘన నివాళులు




అర్పించారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి మాట్లాడుతూ కామ్రేడ్ సుధాకర్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ కార్యదర్శిగా మూడుసార్లు కొనసాగారన్నారు. నల్లగొండ నుంచి రెండుసార్లు పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికయి, పార్లమెంట్లో బడుగు బలహీన వర్గాలు, కార్మికులు వారి యొక్క హక్కుల గురించి అంశం లేవనెత్తి. 2 జి కుంభకోణం బయట పెట్టడంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. మానవ వనరుల అభివృద్ధి కమిటీ సభ్యుడిగా పనిచేశారని, ఆర్థిక సలహా కమిటీ సభ్యులుగా సేవలందించాలని తెలిపారు. కామ్రేడ్ సుధాకర్ రెడ్డి మన మధ్యన భౌతికంగా లేకపోయినా, ఆయన ఆశయాల్ని సాధించే వరకు పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఆబోతుల శ్రీనివాసరావు, జోగా వెంకట్రావు, పుల్లేటి అప్పారావు, కాకి కోటేశ్వరరావు, కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘాలు అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ శ్వేతార్క గణపతి దేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవ కళ్యాణోత్సవంలో బోనాల పండుగ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో గణపతి నవరాత్రి ఉత్సవ కళ్యాణోత్సవ వేడుకల్లో భాగంగా నేడు మూడవరోజు దేవాలయంలో బోనం పండుగను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు బోనం ఎత్తడం జరిగింది కార్యకర్తలు సుజాత సులోచన సరోజ ఉమాదేవి సునీత తుమ్మ శ్రీనివాస్ శ్యాంసుందర్ మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సాధికారత శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన హనుమకొండ జిల్లా కలెక్టర్

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ, సాధికారత శాఖల మంత్రి వడ్లూరి లక్ష్మణ కుమార్‌ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మర్యాదపూర్వకరంగా కలిసి పూల మొక్కను అందించారు. శనివారం మంత్రి శ్రీ వడ్లూరి లక్ష్మణ కుమార్ హనుమకొండ జిల్లాకు చేరుకున్న సందర్భంగా రహదారులు భవనాల శాఖ అతిథి గహంలో జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు.



# 32వ డివిజన్లో వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన

## - స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఆధ్వర్యంలో స్థానిక డివిజన్ లోని మహిళా కమ్యూనిటీ హాల్ లో వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి స్థానిక ప్రజలకి మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ పచ్చని భవిష్యత్తు కోసం మరో ముందడుగు అనే నినాదంతో ప్రతి గృహానికి మొక్కలను అందజేసే లక్ష్యంతో రేపటి నుండి ప్రత్యేక పంపిణీ కార్యక్రమాలు నిర్వహించానన్నామని. అలాగే పర్యావరణాన్ని కాపాడుతూ డివిజన్ నీ పచ్చగా, స్వచ్ఛంగా, ఆరోగ్యవంతంగా మార్చడంలో ప్రతి ఒక్కరూ చురుకుగా భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు భాగంగా కాంగ్రెస్ నాయకులు నాగపురి సంజయ్ బాబు వెల్లి శివమూర్తి వంగరి కోటి కేదారి పద్మ నూకల సరూప ఆర్పీలు అంగన్వాడీ టీచర్స్ స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది.



# స్వచ్ఛ కొవ్వూరే సంకల్పం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన అనారోగ్యాలనుండి రక్షింపబడతామని కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అన్నారు. శనివారం కొవ్వూరు పట్టణంలోని శ్రీరామ కాలనీ నందు పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను, మరియు పిచ్చి మొక్కలను తొలగించారు ఈ సందర్భంగా చైర్పర్సన్ భావన రత్నకుమారి మాట్లాడుతూ కొవ్వూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 23 వార్డులను సుందరికారణ చేసి స్వచ్ఛ కోవూరుగా చేయడమే తనసంకల్పమని ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి వార్డులో డ్రైనేజ్, పరిసరాలను శుభ్రంగా ఉంచడం వల్ల రోగాలు దరి చేరవని వర్షాకాలంలో అంటూ రోగాలు ప్రవరిల్లే అవకాశం ఉన్నందున ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ మేస్త్రిలు సిబ్బంది పాల్గొన్నారు



# ఏకీగ్రవంగా పీసా ఎన్నికలు

## - ఉపాధ్యక్ష, కార్యదర్శిగా శంకరరావు, సింహాద్రి

డుంబ్రిగుడ : నీలగిరి వార్త ప్రతినిధి



మండల కేంద్రం డుంబ్రిగుడలో పిసా కమిటీ ఎన్నికల శనివారం జరిగింది. స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. సునీత ఆధ్వర్యంలోపీసా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. కార్యదర్శిగా ఎం. సింహాద్రి ఉపాధ్యక్షుడిగా ఈ శంకర్రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా పిసా కమిటీ ఉపాధ్యక్షుడిగా టీ. శంకర్రావు, కార్యదర్శిగా ఎం. సింహాద్రిలు మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి సమస్యలు వచ్చిన పరిష్కరించేందుకు మా శక్తికి మించి కృషి చేస్తామని చెప్పారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసా కమిటీ ఎన్నికల సిబ్బంది, తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, మాజీ జెడ్పిటిసి శ్రీరాములు, వైసీపీ మండల నాయకులు విజయదశమి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఎన్నికలను శనివారం రోజున నిర్వహించారు అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షులుగా రాగుల ప్రశాంత్ ఉపాధ్యక్షులుగా మోత్కుపల్లి నవీన్ ప్రధాన కార్యదర్శిగా లక్కే సాగర్ కోశాధికారిగా వాసాల రాజు గౌరవాధ్యక్షులుగా భోగ శ్రీధర్ లను ఎన్నుకోవడం జరిగిందని యూనియన్ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా అధ్యక్షులు రాగుల ప్రశాంత్ మాట్లాడుతూ యూనియన్ అధ్యక్షుడిగా రెండోసారి అవకాశం కల్పించినందుకు యూనియన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతగా అనుక్షణం అందుబాటులో ఉంటానని యూనియన్ ఎదుగుదలకు రాష్ట్ర నాయకత్వ సూచనల మేరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తానని ప్రతి జీవితంలో జరిగే మధుర జ్ఞాపకాలను కనుల ముందు కనిపించే విధంగా అద్భుతమైన చిత్రాలు చిత్రీకరించే ఫోటోగ్రాఫర్ల యొక్క జీవన విధానంపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపడం కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో తన వంతు బాధ్యతగా ముందుకెళ్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ షఫీ ఆకుల రాజు బోగ మనోహర్ జింక శ్రీధర్ గంగిశెట్టి అనిల్ పురాణం నరేష్ భీమా అరుణ్ కుమార్ గొట్టే శ్రీనివాస్ రాగుల రామకృష్ణ పసుల నరేష్, జింక అశోక్ నేరెళ్ల రాము తాటకళ్ళ శ్రీనివాస్ గంధం అంజి కస్తూరి సూర్యనారాయణ శ్రావణ్ ప్రశాంత్ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.



# సమాజ సేవలో నిజం 6టీవీ

## - పోస్టర్లు ఆవిష్కరించిన సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సమాజ సేవలో నిరంతరం పోరాటం చేస్తూ ఒకరికొకరు పోరాడుతున్నారు అంటే రెండు వర్గాలు మాత్రమే ఉన్నాయి అందులో పోలీసు వర్గం జర్నలిస్టులు. ఈ రెండు వర్గాలు నిరంతరం ప్రజల సంక్షేమం కోసం కలిసి పోరాటం చేస్తూనే ఉంటాయి. అందులో భాగంగానే కామారెడ్డి పట్టణ కేంద్రంలో మునుపెన్నడు ఎరుగని రీతిలో నిజం సిక్స్ టీవీ కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ప్రస్తుత సమాజంలో ఎక్కువగా జరుగుతున్న ప్రమాదాలలో మద్యం సేవించి వాహనం నడపడం అలాగే మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడిపించడం ఇటువంటి తరహా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ట్రాఫిక్ నిబంధనలను దృష్టిలో పెట్టుకొని నిజం సిక్స్ టీవీ స్టిక్కర్లను తయారు చేయించారు. ఆ స్టిక్కర్లను జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి డిఎస్పి చైతన్య రెడ్డి అడిషనల్ కలెక్టర్ విక్టర్ పట్టణ సిఐ నరహరి డిసిసి జనరల్ సెక్రెటరీ కిరణ్ ల చేతుల మీదుగా ఆవిష్కరించారు.




# గణేష్ నవరాత్రులు శాంతి యుతంగా జరుపుకోవాలి డీజేలకు అనుమతులు లేవు

## గణపతి మండప నిర్వాహక సభ్యులతో సమావేశం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి.. పోలీస్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గణేష్ మండప నిర్వాహకుల తో సమావేశం నిర్వహించడం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ఐ అంజయ్య తెలిపారు ఈ సందర్భంగా వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయత్ర సాఫీగా సాగేలా పర్యవేక్షిస్తామన్నారు గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది. 24ఐ7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం బ్లూ క్లోట్స్ పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదు అలాగే జూదాన్ని నిర్వహించరాదు బలవంతపు చందాలు తీసుకోరాదు గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలి ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదు తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు విద్యుత్ కనెక్షన్లు లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను పరికరాలను వినియోగించాలి మరియు ప్రమాదము జరగకుండా చూసుకోవాలి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలి కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని నిజామా అబద్ధమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు.సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు గణేష్ నిమజ్జనంతో పాటు మిలన్ ఉన్ నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు ఈ సమావేశంలో వేములవాడ రూరల్ ఎస్ఐ అంజయ్య మరియు గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియామకం పెద్ద పోతన్నగారి రాము పటేల్ ఎన్నిక.

**నీలగిరివార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా పెద్దపోతన్న గారి రాము పటేల్ ను ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిన్న రాజీవ్ గాంధీ ఆడిటోరియంలోని న్యూ అంబేద్కర్ భవన్లో శుక్రవారం జిల్లా బీసీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, రాష్ట్ర ముఖ్య సలహాదారు క్రిస్టోఫర్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, ఓబీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు నరిగే ప్రవీణ్ కుమార్ పటేల్, పేదల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గిరగాని బిక్షపతి గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరి డోంగ్లీ శ్రీనివాస్, రాష్ట్ర–జిల్లా బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్స్ బిల్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నాం. బీసీల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలి అని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియమించబడింది. జిల్లా అధ్యక్షులుగా పెద్దపోతన్నగారి రాము జిల్లా ఉపాధ్యక్షులుగా నాగం దేవేందర్, గంధపు రాజు, ప్రధాన కార్యదర్శిగా పోగు పందు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బుడాల శ్రీనివాస్, బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక ఆకర్షణగా జిల్లా జిల్లా అధ్యక్షుని నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ అందజేయగా, సభలో ఘనంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ సందర్భం పై రాము పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ నాపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేశారు.బీసీల అభ్యున్నతి, సమాజ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని సంకల్పం వ్యక్తం చేశారు. కొత్తగా ఎన్నిక అయినటువంటి జిల్లా కమిటీకి రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

## - సిపిఎస్ రద్దు చేసే వరకు విశ్రమించబోము

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు కామారెడ్డి జిల్లా కలెక్టర్ టిపియుఎస్ కామారెడ్డి జిల్లా శాఖ తరపున శనివారం రోజున కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా టిపియుఎస్ జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ విధానం రద్దుచేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సెప్టెంబర్ 1, 2004 తర్వాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర బాధ్యులు మ్యాక రామచంద్రం, జిల్లా బాధ్యులు, లక్ష్మీపతి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధిలో భాగస్వామ్యం కాండి

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## ఆదివారం 6 కోట్లతో రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన

## ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చిన ప్రభుత్వ విప్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న భక్తులు వేములవాడ పట్టణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులకు ఆదివారం శంకుస్థాపన చేయడం జరుగుతుందని అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు శనివారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణ ప్రజలు రాజన్న భక్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు రోడ్డు వెడల్పులో స్థలాలు కోల్పోయిన నిర్వాసితుల త్యాగం మరువలేనిదని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుందని వారికి ఇప్పటికే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు రాజన్న ఆలయ అభివృద్ధి తో పాటు వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మిదిగా శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. మూలవాగులో గుడి చెరువులో మురికి నీరు కలవకుండా సుమారు తొమ్మిది కోట్లతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తామని రాజన్న భక్తులు ప్రజలు వేములవాడ పట్టణంలో దిగగానే ఒక ఆహ్లాదకరమైన వాతావరణం వారికి కనిపించేలా అభివృద్ధి చేస్తానని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని 10 సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇల్లు నూతన రేషన్ కార్డుల మంజూరు సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామన్నారు వేములవాడ పట్టణ పరిధిలో అడుగు స్థలం లేని సుమారు 144 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే మిగతా వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు ప్రజా ప్రభుత్వంలో కాగితాలకు అభివృద్ధి పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులను ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు వేములవాడ పట్టణ రాజన్న ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు



# ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

శనివారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ భిక్నూర్ మండలంలో గల ఆరోగ్య ఉప కేంద్రం బస్వాపూర్ ను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఇట్టి ఆకస్మిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ బస్వాపూర్ లోని ఆరోగ్య ఉప కేంద్రం లో అందుతున్నటువంటి సేవలు గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు మరియు బస్వాపూర్ గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో అందుతున్నటువంటి సేవలను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు..వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధుల పట్ల తగు చర్యలు తీసుకోవాలని ఆరోగ్య కార్యకర్తలకు మరియు వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచనలు అందించారు. అట్లాగే ప్రజలు వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, మలేరియా మరియు డెంగ్యూ వ్యాధులు నిర్ధారించు పరీక్షలకు సంబంధించిన కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు.. ఇట్టి ఆకస్మిక తనిఖీలో డాక్టర్ విద్య ప్రోగ్రాం ఆఫీసర్ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి మరియు భిక్నూర్ వైద్యాధికారి డా.యేమీమా ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి

## - బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

**నీలగిరి వార్త ప్రతినిధి: హైదరాబాద్:**

హైదరాబాద్, ఆగస్టు 23: చట్టపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే అధికార కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణపాఠం చెబుతారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం హెచ్చరించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఈనెల 25వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టనున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం కాచిగూడలో ఏర్పాటుచేసిన సమావేశంలో సత్యాగ్రహ దీక్ష వాల్ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం గుజ్జ సత్యం మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకువెళ్లాలని సూచించారు. ప్రభుత్వం ఘర్షణ పద్దతిలో కాకుండా ప్రత్యామ్నాయ పద్ధతి ఆలోచించి రిజర్వేషన్లను పెంచే న్యాయమార్గాన్ని ఆలోచించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించి ధర్నాలు చేస్తే సరిపోదని అన్నారు.,బిసి సంఘాలు, ప్రజా సంఘాలు చేయవలసిన ధర్నా, ఆందోళన కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం చేపట్టడం సరికాదన్నారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం కేంద్రంతో సానుకూలంగా ఉండి అఖిల పక్షంతో, అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడి పరిష్కారించి సాధించాలన్నారు. బీసీ రిజర్వేషన్లపై వివిధ రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, కుల సంఘాలతో కూడిన అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి రిజర్వేషన్లు అమలయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ప్రధాని మోదీని కలిసి రిజర్వేషన్లు అమలయ్యే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం , బీసీ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, నీలం వెంకటేష్ , సి. రాజేందర్ , అనంతయ్య , వేముల రామకృష్ణ, రాజు నేత చెరకు మణికంఠ, పెద్ది జగదీష్, వాణి రెడ్డి, జెల్ల నరేందర్, శివ కుమార్ యాదవ్, నరేష్ గౌడ్, లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




# మోదీ కానుకగా బండి సంజయ్ జన్మదినం సందర్భంగా సైకిళ్ల పంపిణీ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కాలేజీ గ్రౌండ్లో పంపిణి కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ హిందూ జన బాంధవుడు బండి సంజయ్ గొప్ప ఆలోచనతో పదవతరగతి పిల్లలకు తన పార్లమెంటు పరిధిలోని దాదాపు 20వేల సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించి వేములవాడ నియోజకవర్గంలో దాదాపు 2000 సైకిళ్ళు పంపిణీ కార్యక్రమం మంగళవారం బండి సంజయ్ చేతుల మీదుగా ప్రారంభం చేసుకుని యొక్క వర్గంలోని అన్ని గ్రామాల పదవ తరగతి పిల్లలకు అందించేలా కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కృష్ణ స్వామి గుంటి కనకయ్య రేగుల రాజ్ కుమార్ బోనాల శివ గడ్డమీద శ్రీను పిన్నింటి హనుమన్లు మైలార%శీ% శ్రీను కట్కం శ్రీనివాస్ అన్నం నరసయ్య గుడిసె మనోజ్ మల్లేశం యాదవ్ మెరుగు లక్ష్మన్ వివేక్ సాయి వెంకన్న రాహుల్ బాబు రఘుపతి రేగుల శ్రీకాంత్ శంకర్ దన్ను సాయి పరశురాం బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# కొండా సురేఖ చొరవతో అర్చకులు, ఈవోలకు పదోన్నతులు

## ఏళ్లుగా పెండింగ్లో ఉన్నసమస్యకు మంత్రి కృషితో పరిష్కారం

## అర్చకులు మెడికల్, రిటైర్మెంట్ బెనిఫిట్స్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

దేవాదాయ శాఖలో ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఆలయాల అర్చకులు, ఈవోలకు మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవతో దేవాదాయ శాఖ పదోన్నతులు కల్పించింది. ఈ మేరకు శనివారం సచివాలయంలో మంత్రి సురేఖ పదోన్నతి పొందిన అర్చకులు, ఈవోలకు ఆర్డర్ కాపీలను అందజేశారు. వివిధ దేవాలయాలలో పనిచేస్తున్న అర్చక, సిబ్బందికి జీవో ఎంఎస్.నం.261 ప్రకారం14 - వేదపరాయణం చేసేవారికి గ్రేడ్-%×××% నుంచి %××%, గ్రేడ్-%××% నుంచి %×%, 2-పోస్టులు మొత్తం 16 మంది అభ్యర్థులను ఎంపికచేశారు. వీరికి మంత్రి ఉత్తర్వులు అందజేశారు. ఈఓ గ్రేడ్-%×××% నుంచి ఈఓగ్రేడ్-%××% ఇద్దరు, మోఫిసిల్ సీనియర్ అసిస్టెంట్ నుంచి ఈఓ గ్రేడ్-%××% ఒకటి, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ నుంచి కన్వర్షన్ ఆఫ్ సర్వీసెస్ కింద ముగ్గురు అభ్యర్థులకు ఈఓ గ్రేడ్-%×××% గా మంత్రి సురేఖ ఉత్తర్వులను అందజేశారు. అసిస్టెంట్ కమిషనర్ క్యాటగిరిలో పదోన్నతులు పొందాల్సిన ఫీడర్ క్యాటగిరీస్ అయిన ఈఓ గ్రేడ్-%×%, మోఫిసిల్ సూపరిండెంట్స్, ప్రముఖ దేవాలయాల్లోని ఏఈఓల సీనియారిటీలు వివిధ కారణాలతో ఆగిపోగా.. ప్రభుత్వం సమీక్షించేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. డిపార్ట్‌మెంటల్ పదోన్నతులను త్వరితగతిన పరిష్కరించడానికి డిపార్టుమెంటు సిబ్బందితో పాటు. జీఏడీలో పనిచేసిన అనుభవం ఉన్న విశ్రాంత ఉద్యోగులతో కమిటీ వేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంటు డైరెక్టర్ వెంకటరావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, ఏడీసీ శ్రీనివాసరావు, జాయింట్ కమిషనర్ రామకృష్ణరావు, డిప్యూటీ కమిషనర్ వినోద్ కుమార్, కృష్ణప్రసాద్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అర్చకులు మెడికల్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ దేవాదాయ శాఖలోని ఉద్యోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పదవీ వీరమణ చేసిన అర్చక, ఇతర ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.4.00 లక్షల నుంచి రూ.8.00 లక్షలకు పెంచడానికి, హౌసింగ్ లోన్లో



రూ.10 లక్షల వరకు బ్యాంకు వడ్డీ, ఇతర సౌకర్యాలు అర్చక సంక్షేమ నిధి ద్వారా లబ్ధి చేకూర్చేందుకు మంత్రి సురేఖ ప్రత్యేకంగా కృషి చేశారు. దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులు, ఇతర సిబ్బంది నలుగురికి మెడికల్ రీయంబర్స్మెంటు ప్రొసిడింగ్స్ అందజేశారు.10 ఆలయాల అభివృద్ధికి చర్యలు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం బంగారు గోపురం మొదలు కొని దేవాదాయశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలను మంత్రి సురేఖ ఎండోమెంట్ డైరెక్టర్ వెంకటరావు ను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని 10 పెద్ద దేవాలయాల అధివృద్ధి కోసం భక్తులకు మెరుగైన వసతుల కల్పించేందుకు మాస్టర్ ప్లాన్కు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు.మంత్రి సురేఖకి ప్రత్యేక కృతజ్ఞతలుః జ్యోతిచంద్ర శర్మ, అర్చకులు చాలా సంవత్సరాలు పెండింగులో ఉన్న మా అర్చకులు, ఈవోల సమస్యను పరిష్కరించిందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. మేము ఈ పదోన్నతుల కోసం ఏండ్లుగా తిరిగినా కాలేదు. కానీ, మంత్రి స్వయంగా ఈ విషయాన్ని ప్రత్యేక చొరవతో ముందుకు తీసుకెళ్ళారు. అందుకు మాకు సంతోషంగా ఉన్నది. ఇందుకు గానూ మంత్రి సురేఖకి ఆ భగవంతుడి ఆశీస్సులుంటాయి అర్చకులు మంతుని ఆశీర్వదించారు.

# పర్యావరణ హితం కోసం మట్టి ప్రతిమలను పూజించండి

## నగర మేయర్ గుండు సుధారాణి

## మట్టి విగ్రహాలను అందజేసిన మేయర్,కమీషనర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పర్యావరణ హితం కోసం మట్టి ప్రతిమలను పూజించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర మేయర్, కమీషనర్ చాహత్ బాజ్ పాయి లు పాల్గొని మట్టి వినాయక విగ్రహాలను మెప్మా ఆర్.పి.లు, ఎస్ హెచ్ జిలు, బల్దియా సిబ్బందికి పంపిణీ చేశారు.

అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు గా బల్దియా ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి ద్వారా కేటాయించే మట్టి వినాయకులను మెప్మా, బల్దియా సిబ్బందికి పంపిణీ చేస్తున్నామని, ఈ సంవత్సరం సుమారు 50 వేల విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇందుకోసం నగర ప్రజలకు ఆదర్శం గా నిలవడానికి బల్దియా తరపున ఆర్.పి.లు, ఉద్యోగులు, సిబ్బంది కి మట్టి విగ్రహాలను అందజేయడం జరిగిందని, నగర ప్రజలు పర్యావరణ స్ఫూర్తిని కొనసాగిస్తూ మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని అన్నారు. బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్ లలో మట్టి వినాయక ప్రతిమలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. చెరువులో నిమజ్జనం చేసిన మట్టి విగ్రహాల వల్ల చెరువు నీరు కలుషితం కాకుండా ఉంటాయని తెలిపారు.

కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ పిఓపి కు బదులు కాలుష్య రహిత మట్టి విగ్రహాలను పూజించే విధంగా ఎస్ హెచ్ జిలు, మహిళలలో చైతన్యం కల్పిస్తూ ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కమిషనర్ జోనా, సి హెచ్ ఓ రమేష్,సి.ఎం.హెచ్.ఓ రాజారెడ్డి,ఎంహెచ్ఓరాజేష్,ఉప కమిషనర్ సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హామీలు అమలు కాలేదు

## - ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్‌రూమ్, పెన్షన్లు సత్వరం అమలుకు డిమాండ్

## - ఆగస్టు 25న మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఎం ధర్నా

**మల్కాజిగిరి నీలగిరి వార్త ఆగస్టు 23:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరాలు గడిచినా ఆరు గ్యారంటీలతో సహా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆరోపించింది. ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపు, పెన్షన్ల పెంపు, విద్యా-వైద్య సౌకర్యాలు, అభివృద్ధి పనుల సత్వర పూర్తి కోసం సీపీఎం డిమాండ్ చేస్తోంది. ఈ సమస్యలపై ఒత్తిడి తీసుకురావడానికి ఆగస్టు 25, 2025న ఉదయం 11 గంటలకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా కమిటీ ప్రకటించింది. ప్రజలు అధిక సంఖ్యలో తమ విజ్ఞాపనలతో పాల్గొనాలని కోరింది.ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్‌రూమ్ జాప్యం: మేడ్చల్-మల్కాజిగిరిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 1.42 లక్షల దరఖాస్తులు వచ్చాయి. మొదటి దశలో 308, రెండో దశలో 967 ఇండ్లు మాత్రమే మంజూరయ్యాయి. బీఆర్ఎస్ నిర్మించిన 1 లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో 38,116 ఇంకా కేటాయించలేదు. మేడ్చల్ నియోజకవర్గంలో స్థానికులకు 10% కేటాయింపు హామీ నెరవేరలేదు. మురారిపల్లి, రాంపల్లి, అహమ్మద్‌గూడ, దుండిగల్, నిజాంపేటలోని ఇండ్లలో మంచినీరు, కరెంటు, రవాణా సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం కమిటీ నియమించి సమస్యలను తక్షణం పరిష్కరించాలని సీపీఎం డిమాండ్ చేసింది.పెన్షన్లు, గ్యారంటీల అమలులో నిర్లక్ష్యం: జిల్లాలో 9.2 లక్షల దరఖాస్తులు ఆరు గ్యారంటీల కోసం వచ్చాయి. ఉచిత బస్సు, 200



యూనిట్ల ఉచిత కరెంటు తప్ప, రూ.500 గ్యాస్ సిలిండర్, మహాలక్ష్మి, నిరుద్యోగ భృతి, కళ్యాణ లక్ష్మి పథకాలు పూర్తిగా అమలు కాలేదు. 1.49 లక్షల మందికి పెన్షన్లు అందుతున్నా, కొత్త పెన్షన్లు జోడించలేదు. రాష్ట్రవ్యాప్తంగా 26 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వికలాంగులకు రూ.6,000, ఇతర పెన్షన్లు రూ.4,000కు పెంచాలన్న హామీ నెరవేరలేదు.విద్యా, వైద్య సౌకర్యాల కొరత: మేడ్చల్‌లో డిగ్రీ కళాశాల, మండలాల్లో జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, టీచర్ల నియామకం అవసరమని సీపీఎం తెలిపింది. ఆల్వాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయాలి, మల్కాజిగిరి జిల్లా ఆసుపత్రికి నిధులు కేటాయించాలని కోరింది.అభివృద్ధి పనుల్లో జాప్యం: ఉప్పల్-నారపల్లి, బోయినపల్లి-మేడ్చల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు నీరసంగా సాగుతున్నాయి. వాజ్పేయి నగర్, ఆర్కేపురం, బొల్లారంలో ఆర్బీ పనులు, చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు రవాణా సౌకర్యాలు, ఎంఎంటీఎస్ రైళ్ల సంఖ్య పెంపు తక్షణం చేపట్టాలని సీపీఎం డిమాండ్ చేసింది.పై సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 25న మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సీపీఎం జిల్లా కమిటీ కోరింది.

# తమ కన్న పిల్లలపై పెంపకంపై పట్టులేని తల్లితండ్రులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తల్లిదండ్రులందు దయలేని పుత్రుండు.. పుట్టనేమీ వాడు గిట్టనేమీ%ౌ%.! వేమన శతకం తాత్పర్యం ఇక్కడ మార్చబడింది. పిల్లలను కనడం, ఎవరి బిజీ లైఫ్‌లో వారు గడపటం. పొట్ట చేతబట్టుకున్న వాడి నుంచి కోట్లకు పడగలెత్తేందుకు పరుగులెత్తే వారి దాకా అంతా అదే తీరు. కనడం, వదలియేడం. ఏమన్నా అంటే పిల్లల్ని కన్నందుకు పెంచుతున్నాం కదా. చదవిస్తున్నం. బట్టలు కొనిస్తున్నం. తిండిపెడుతున్నం. ఏదో మా తాహతుకు దగ్గట్టు మేము పెంచుతున్నామండి.. మీరేం చెప్పాల్సిన అవసరం లేదు%ౌ%! ఇదే అంటారంతా. అది ఏ కేటగిరీ అయినా. ఒక పట్టాన తమ తప్పొప్పుకోరుగా. అందరూ అంతే. అందులో మనమూ ఉన్నాం. కాదనలేం.

మనం కన్న పిల్లలు పెరుగుతుంటే జరిగే పరిణామాలేమిటీ? మారుతున్న కాలం తగ్గట్టు తెలియకుండానే పిల్లల్ని చెడగొడుతున్న పరిస్తితులేమిటీ? ఇవి తెలుసుకోం. చదవుకున్నవాళ్లే కాదు. చదవులేని వాళ్లు. పేదవాళ్లు వీళ్లు వాళ్లు అని కాదు అంతా ఇందులోనే ఉన్నారు. అందరినీ కలపడం ఎందుకో తెలుసా%ౌ%? అందరి చేతులోనూ ఓ స్మార్ట్‌ఫోన్ కంపల్సరీ కాబట్టి. అందులో అన్‌లిమిటెడ్ డాటా శరవేగంగా , యమ స్పీడుగా మెదళ్లను తొలిచే పురుగులా పనిచేస్తుంది కాబట్టి. అందుకే ఇందులో వాళ్లు వీళ్లు అనే తేడా లేదు. అంతా అవే జాతి పక్షులు. అందరూ ప్రమాదం అంచున ఉన్న మనుషులే. పెరుగుతన్న పిల్లలను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా గమనించి, వారిని కంట్రోల్‌లో పెట్టకపోతే అది మంది పాణాలు తీసే వరకు తెలియదు. మొన్నటి వరకు ఎంత అమాయకంగా ఉన్న నా కొడుకునే ఇలా చేసింది%ౌ%? నా బిడ్డెనా ఇంతటి ఘాతుకానికి పాల్పడింది%ౌ%? అని నోరెళ్లబెట్టడం తప్ప చేసేదేముండదు. ఆ తరువాత కూడా పరిస్థితులు మన చేతుల్లో ఉండవు. ఎందుకంటే అప్పటికే జరగాల్సిన ప్రమాదం జరిగిపోయింది కాబట్టి. సహస్ర మర్డర్ కేస్ ఇప్పుడు దేశ వ్యాప్తంగా సంచలనం కలిగిస్తోంది. ఓ పదో తరగతి పోరడు.. పట్టుమని పదహారేండ్లు కూడా నిండని బాలుడు.. మరో మైనర్ అమ్మాయి దారుణంగా చంపేదాక పోయిండంటే.. ఆ నేర ప్రవృత్తిని పెంచిపోషించింది నిత్యం చేతిలో ఉండే ఆ స్మార్ట్ ఫోన్. ఆ స్మార్ట్ ఫోన్‌లో సులువుగా, విరివిగా దొరికే సినిమాలు. దీన్ని అంత విచ్చలవిడిగా, స్వేచ్చగా చూసేందుకు అనుమతిచ్చిన తల్లిదండ్రులు.. వాడిపై నిఘా పెట్టి చూడలేని ఆ పేరెంట్సు. కొడుకు ఏం చేస్తున్నాడో వారి ప్రవర్తనలో వచ్చిన మార్పును గమనించకుండా తమ ఉరకుల పరుగుల జీవితంలోనే బతుకుతూ .. పిల్లల బతుకులు కళ్లముందే నాశనమవుతున్నా పట్టించుకోని అమ్మానాన్నలు. తాము పెంచిన ఆ మొక్కే పిచ్చికుక్కై పక్కోళ్ల ప్రాణాలు తీసే దాకా పోతుందని అంచనా కూడా వేయలేని వెర్రిబాగుల మన నవతరం మమ్మీడ్యాడీలు.

# అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రెషర్స్ పార్టీ వేడుకలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన డ్యాన్సులు అందరినీ ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి శంకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రెషర్స్ పార్టీ వైభవంగా నిర్వహిస్తున్నా మన్నారు ఈ కార్యక్రమాలు చేయడం ద్వారా సీనియర్ జూనియర్ విద్యార్థుల మధ్య స్నేహభావం పెంపొందుతుందన్నారు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శనను అధ్యాపక బృందం సభ్యులు అభినందించారు విద్యార్థులు సైతం కళాశాలతో వారికున్న అనుబంధాన్ని ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులతో పంచుకున్నారు

# సహస్రను చంపిన వాడికి మరణశిక్ష విధించాలి- సహస్ర తండ్రి

**నీలగిరి వార్త ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్**




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సహస్ర హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు జువైనల్ హోమ్ కు తరలించిన విషయం తెలిసినదే. ఈ సందర్భంగా సహస్ర తండ్రి మీడియాతో మాట్లాడుతూ నా బిడ్డను చంపిన వాడికి భూమి మీద బతికే హక్కు లేదని అలాంటి క్రిమినల్స్ వదిలేస్తే నాలాంటి తండ్రులు ఎంతోమందినీ ఈ క్రిమినల్ ఏడిపిస్తాడని దయచేసి ప్రభుత్వం మాకు న్యాయం చేయాలని చట్టం పోలీసులు అతని బాలుడిగా పరిగణించవద్దని చట్టపరంగా అతనికి మరణశిక్ష వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నా బిడ్డను చంపిన తర్వాత మామధ్య ఉంటూ నా కొడుకుని ఏడవకు ఏడవకు అంటూ ఓదార్చిన దుర్మార్గుడని నా ఇంట్లో దొంగతనం చేసిన తర్వాత డబ్బులు తీసుకెళ్లి తన ఇంట్లో పెట్టిన విషయం తన తల్లిదండ్రులకు తెలుసని కాబట్టి నిందితుడితో పాటు తల్లిదండ్రులను కూడా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేను ఉదయం వెళ్లి రాత్రి వరకు తిరిగి వస్తానని నా భార్య కూడా డ్యూటీ చేస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. నా కొడుకుతో స్నేహం చేస్తూ నా బిడ్డను పొట్టన పెట్టుకున్నాడని అటువంటి దుర్మార్గులను చట్టపరంగా శిక్షించాలని ఆయన కోరారు.

# ఏడు బ్లేడ్లను మింగిన మానసిక రోగి

## నీలగిరి వార్త ప్రతినిధి టి రాజగోపాల్

**నీలగిరి వార్త ఆగస్టు 23 హైదరాబాద్**



మౌలాలి ప్రాంతానికి చెందిన మానసిక రోగి రియాజుద్దీన్ పాషా ఈనెల 16వ తేదీన 7 బ్లేడ్లను మింగాడు. ఆ తర్వాత కడుపు నొప్పితో బాధపడుతున్న అతనినీ స్థానిక హాస్పిటల్ లో చూయించినప్పటికీ కడుపునొప్పి తగ్గకపోవడంతో విషయం తెలియని కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. గాంధీ వైద్యుడు సునీల్ కుమార్ సూచనతో ఎక్స్ రే తీయడంతో కడుపులో ఏడు బ్లేడ్లు కనిపించాయి. సర్జరీ చేసి బ్లేడ్లు బయటికి తీస్తే ప్రాణాపాయం అని భావించిన డాక్టర్ సునీల్ కుమార్ కొన్ని రోజులు అతనికి అన్నం ఇవ్వడం మానేసి ఫ్లూయిడ్స్ మరియు పండ్ల రసాలతో చికిత్స ప్రారంభించిన అనంతరం మలద్వారం ద్వారా ఏడు బ్లేడ్లు బయటికి వచ్చేలా చేశారు. ఈ కేసులు ఎలాంటి ప్రమాదం జరగలేదని పేషెంట్ ఆరోగ్యంగా ఉన్నాడని వైద్యుడు డాక్టర్ సునీల్ కుమార్ మీడియా కి తెలిపారు.

# సహస్ర హత్య కేసు నెలరోజుల ముందే ప్లాన్ చేసిన నిందితుడు

**నీలగిరి వార్త ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్**

కూకట్ పల్లి బాలిక సహస్ర హత్య కేసులో సీపీ అవినాష్ కీలక విషయాలను వెల్లడించారు. బాలుడే హత్య చేశాడని అన్ని ఆధారాలు లభించినట్లు ఆయన తెలిపారు. అయితే దొంగతనం కోసం నెలరోజుల ముందే నిందితుడు ప్లాన్ చేశాడని వారు చెప్పారు బ్యాట్ తీసుకుని వెళ్తుంటే సహస్ర చూసి వెంటనే దొంగ దొంగ అని అరిచిందని దీంతో సహస్రను బెడ్ రూమ్ లోకి తోసేసి ఆపై కత్తితో దాడి చేశాడని నిందితుడు ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు. క్రికెట్ బ్యాట్ దొంగిలించేందుకు ఇంట్లోకి ప్రవేశించిన నిందితుడు బాలిక అరుపులకు భయపడి ఆమెపై దాడి చేసినట్లు ఒప్పుకున్నాడు. మొదట్లో పోలీసులను తప్పుదారి పట్టించిన నిందితుడు పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించడంతో నిందితుడు ఒప్పుకున్నాడు. హత్యకు ఉపయోగించిన కత్తితో పాటు ఇతర ఆధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సిపి అవినాష్ తెలిపారు. కాగా పోలీస్ స్టేషన్ ముందు సహస్ర తల్లి తన కాలనీవాసులతో బంధువులతో ధర్నాకు దిగారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ధర్నాతో కాసేపు అక్కడ ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి వారికి నచ్చచెప్పి ఇంటికి పంపించారు.



# శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో అన్నదానం

**తాండూరు, ఆగస్టు 23 :**

తాండూరు పట్టణంలోని పాత కుంట ఆదర్శనగర్ శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో ఘనంగా శ్రావణమాసం సమప్తి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం అమావాస్య పురస్కరించుకొని శ్రీ కట్ట మైసమ్మకు ఆలయంలో భక్తులకు అన్న ధానం నిర్వహించారు. గత రెండున్నర సంవత్సరాలకు పైగా ఆలయంలో భక్తులకు అల్లంపల్లి ప్రకాష్ కుటుంబ సభ్యులు, నరసింహులు కుటుంబ సభ్యులు అన్నదానం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు విట్టల్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు వేణుగోపాల్, నరేష్,నవీన్ కంఠం,సుధాకర్, అంజిలయ్య, పాపయ్య, ఆలయ అర్చకులు చంద్రకాంత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మినీ ట్యాంక్ బండ్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం

- మినీ ట్యాంక్ బండ్ పై 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మెయిన్ గేట్
- మెయిన్ గేట్ నిర్మాణంతో ట్యాంక్ బండ్ ఎంత శోభాయమానంగా ఉంటుంది
- వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**నీలగిరి వార్త ఆగస్టు 23 వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్ది గారి రంజిత్ కుమార్**

వనపర్తి జిల్లా పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మినీ ట్యాంక్ బండ్ (నల్లచెరువు కట్ట) ను ఎంతో ఆహ్లాద భరితంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.

శనివారం ఆయన మినీ ట్యాంక్ బండ్ పై 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మెయిన్ గేట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అధునాతనంగా నిర్మించే ఈ మెయిన్ గేట్ నిర్మాణంతో ట్యాంక్ బండ్ ఎంత శోభాయమానంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య,వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ పాకనాటి కృష్ణయ్య,లక్కాకుల సతీష్,కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బహిరంగ మలవిసర్జన రోగాలకు కారణం ఎంపీడీవో వి హేమ సుందర రావు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిది**

గ్రామాల్లో బహిరంగ మల విసర్జన వల్ల అనారోగ్యాల పాలు కాక తప్పదని ఎంపీడీవో వి హేమ సుందర రావు సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం చీడికాడ గ్రామంలో నిర్వహించినా ర్యాలీలో పాల్గొన్న ఆయన డ్రైనేజీల్లో పుడుకుపోయిన చెత్తను తీసి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛమైన తాగునీరును తాగాలని, సూచించారు. అనంతరం జైతవరంలో నిర్మిస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని బహిరంగ మల విసర్జన మానుకోవాలన్నారు. బహిరంగ మల విసర్జన వల్ల గ్రామాలు అపరిశుభ్రంగా ఉండటమే కాకుండా ప్రజలు రోగాల బారిన పడతారని ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా సచివాలయ సిబ్బంది కార్యదర్శులు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు, గోపి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు

- అనేక వ్యక్తుల ఆలోచన నుంచి పుట్టిందే ఈ సమాచార హక్కు చట్టం
- ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేస్తే ప్రభుత్వ పట్ల విశ్వాసం పెరుగుతుంది
- పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం
- తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు

**నీలగిరి వార్త ఆగస్టు 23 వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్ది గారి రంజిత్ కుమార్**

వనపర్తి జిల్లా కలెక్టర్ రేట్ లో శనివారం నిర్వహించిన సమావేశంలో సమాచార హక్కు చట్టం 2005 పి ఐ ఓ లు నిర్వహించిన.ఏపీ ఐఓ లకు నిర్వహించిన అవగాహన సదస్సుకు తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు. బోరెడ్డిఅయోధ్యరెడ్డి వైష్ణవి మేర్ల హాజరుఅయ్యారు.ఈసందర్భంగా అవగాహన సదస్సు లో కమిషనర్ పివీ శ్రీనివాసరావు ప్రసంగిస్తూ పౌర సమాజంలో అనేక వ్యక్తుల ఆలోచననుంచి పుట్టిందే ఈ సమాచార హక్కు చట్టం అని తెలిపారు.పి.ఐ.ఓ.లు.ఏపీఐవోలు సమాచార హక్కు చట్టం అంటే తప్పించుకునే దోరణని వదిలేసిఈ చట్టాన్ని అర్థం చేసుకొని నిర్దిష్టంగా అమలు చేసి దేశంలోనే ఆర్టిఐ దాస్తుల పరిష్కారంలో రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలని సూచించారు.ప్రభుత్వం పై ప్రజలకు అవిశ్వాసాన్ని కల్పించి పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశం.సమాచారశాఖ కమిషనర్ పీవీ శ్రీనివాసరావు ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేస్తే ప్రభుత్వ పట్ల విశ్వాసం పెరుగుతుంది.

ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి పారదర్శక పాలన అందించేలా చెయ్యడమే సమాచారహక్కు చట్టం ముఖ్య ఉద్దేశంఅని తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ పివీ శ్రీనివాసరావు అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.




# సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి గా ధనంజయ నాయుడు ఎన్నిక

**నీలగిరి వార్త ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్**

గాజుల రామారం లో జరిగిన సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభల్లో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల కు చెందిన ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి గా ఎన్నికయ్యారు. హుజూర్నగర్ కు చెందిన ధనుంజయ నాయుడు 1980 సంవత్సరంలో సిపిఐ అనుబంధ ఏఐఎస్ఎఫ్ లో 25 పైసల సభ్యత్వంతో విద్యార్థి సంఘంలో చేరారు. ఆ తరువాత కాలములో సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల లో పనిచేస్తూ నాట్యాచార్యుడిగా, ఈ ప్రాంతంలోని అనేకమంది కి నాట్యాబ్యాసంలో శిక్షణ ఇస్తూ ప్రజానాట్యమండలి హుజూర్నగర్ పట్టణ కార్యదర్శిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ గా ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సుమారు 15 సంవత్సరాలు పనిచేసే ఆ తర్వాత మిర్యాలగూడ లో పట్టణ సిపిఐ బాధ్యులుగా ఉంటూ హుజూర్నగర్ నియోజకవర్గం గా ఏర్పడగానే నేరేడుచర్ల ప్రాంతంలో పార్టీ ఆదేశాల ప్రకారం ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ నిర్మాణం కోసం వచ్చి నేరేడుచర్ల లోనే స్థిరపడి నేరేడుచర్ల పాలకీడు మఠంపల్లి పెన్ పహాడ్ మండలాల సిపిఐ పార్టీ నిర్మాణ బాధ్యుడిగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ గత సంవత్సరం హైదరాబాదులో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికయ్యారు. ఈనెల 20 నుంచి 22 వరకు జరిగిన సిపిఐ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ధనుంజయ నాయుడు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ పార్టీ కి మళ్లీ పూర్వ వైభవం వస్తుందని శాసనసభలో ఒక ఎమ్మెల్యే శాసనమండలిలో ఒక ఎమ్మెల్సీని అలాగే సింగరేణి ఎన్నికల్లో గెలుపు మరియు ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవి సిపిఐ పరం అయ్యాయని భవిష్యత్తులో కూడా మరిన్ని పదవులు వచ్చే అవకాశాలు ఉన్నందున సిపిఐ తో పాటు ఇతర వామ పక్షాల్లో పని చేసిన కమ్యూనిస్టు అభిమానులు, తిరిగి మళ్లీ ఎర్ర జండా గూటికి చేరుతున్నారని సిపిఐ పార్టీ 100 వార్షికోత్సవాలు జరుగుతున్న ఈ నేపథ్యంలో తనకు రాష్ట్ర కమిటీ లో స్థానం లభించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూనా ఎన్నిక సహకరించిన సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి కి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కు సూర్యాపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.



సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నిక కావడం పట్ల, నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య, హర్ష%శీ% వ్యక్తం చేశారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం చాలా అవసరం

## వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**





గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలను కాపా డటంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు. పండుగను ప్రశాంత వాతా వరణంలో జరుపుకునేందుకు వికారాబాద్ పట్టణంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి వివిధ మతాల ప్రతినిధులు, గణేష్ మండపాల నిర్వాహకులు, శాంతి కమిటీ సభ్యులు హాజరయ్యారు.

ఎస్పీ మాట్లాడుతూ, "సమాజంలో శాంతి, సామరస్యాన్ని నెలకొల్పడానికి పోలీసులతో పాటు ప్రజల సహకారం అత్యంత అవసరం. పండుగల సమయంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ, శాంతి పరిరక్షణలో భాగస్వాములు కావాలి. శాంతియుత వాతావరణం, సురక్షితమైన సమాజం మనందరి సామూహిక బాధ్యత" అని తెలిపినారు. శాంతి కమిటీ సభ్యులు సమాజంలో శాంతిని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తారని, ఈ సమావేశాలు మతాల మధ్య పరస్పర విశ్వాసాన్ని పెంచుతాయని ఆయన అన్నారు. భద్రతా చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గణేష్ ఉత్సవాల సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారని ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు: మండపాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా ఉంచాలి. ఎలక్ట్రికల్ వైరింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి, షార్ట్ సర్క్యూట్లు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలి. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలి. పౌరుల భద్రత కోసం మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జనం సమయంలో రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలి.వదంతులపై అప్రమత్తత"సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న అవాస్తవ సమాచారం, వదంతులను ప్రజలు నమ్మవద్దు. అలాంటి సందేహాలు ఉంటే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసు అధికారులను సంప్రదించాలి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం," అని ఆయన హెచ్చరించారు. అల్లర్లను రెచ్చగొట్టే సందేశాలు, పోస్టులు పెట్టేవారిపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలకు ఏ సమస్య ఎదురైనా పోలీసులు 24 గంటలూ అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. "మీ సమస్యలను ధైర్యంగా చెప్పండి, వాటి పరిష్కారానికి మా పూర్తి సహకారం అందిస్తాం. పండుగను జరుపుకునేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, సౌండ్ సిస్టమ్స్ విషయంలో కోర్టు ఆదేశాలను గౌరవించాలని" ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి , వివిధ పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు, పీస్ కమిటీ సభ్యులు, వినాయక మండపాల నిర్వాహకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# విలువిద్యలో మెరిసిన శ్రీ మోదమాంబ హై స్కూల్ విద్యార్థినులు

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

విలువిద్య పోటీల్లో గిరి విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. అల్లూరి జిల్లా పాడేరు శ్రీ మోదమాంబ హైస్కూల్ విద్యార్థులు 'జాతీయ క్రీడ దినోత్సవం'ని పురస్కరించుకుని విశాఖపట్నం, కొమ్మాదిలో నిర్వహించిన జోన్-ఎ విలువైద్య పోటీలో పాఠశాల విద్యార్థినులు వూడి యశస్వి (కాంస్య పతకం ) వంతల కీర్తి పాల్గొని అత్యున్నత ప్రతిభను కనబర్చి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నాగమణి, సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు.



# రావికమతం లో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర

**చోడవరం/రావికమతం నీలగిరి వార్తా ప్రతినిధి**

చోడవరం నియోజకవర్గం లోని రావికమతం మండలం లోప్రతి మూడో శనివారం కొన్ని కార్యక్రమాలలో భాగంగా శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంద్ర (శాస) కార్యక్రమాన్ని చేపట్టారు. తడి చెత్త పొడి చెత్త సేకరణ కార్యక్రమం ప్రజలకి అవగాహన రావాలని ప్రతి ఇంటికి సమాచార అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు(ఎం ఎస్ ఓ ) కే. వసంతరావు,(ఎం పి డి ఓ ) ఎన్. సీతారామస్వామి (ఎం ఆర్ ఓ ) అంబేద్కర్, (ఏ ఇ డబ్ల్యు ఎస్ ) భగత్ , డాక్టర్ శ్రీనివాస్ ,రావికమతం పంచాయితీ కార్యదర్శి కృష్ణమోహన్, పంచాయితీ సిబ్బంది ,సచ్చివాలయం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రావికమతం మండలంలోని 25 మరుగుదొడ్లు మంజూరు అయ్యాయనీ ఉత్తరువులు అందజేసారు.



# మహిళల జీవన ఉపాధి మెరుగుపరిచేందుకు పాడి పరిశ్రమ పశు వైద్యాధికారి గణేష్ రెడ్డి

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



మండలంలో మహిళల జీవనోపాధి మెరుగు పరిచేందుకు వాటి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని కండి వరం పశువైద్యాధికారి గణేష్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో జిడిపి పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశాదించారన్నారు. దీంతో డ్వాక్రా సభ్యులైన మహిళలకు డ్వాక్రా ద్వారా రుణాలు పొందితే వారికి పాడి పశువులు పాడి గేదెలను కొనుగోలు చేసి వారి జీవన పది మెరుగుపరచడం జరుగుతుందన్నారు. చీడికాడ మండలంలోని 23 పంచాయతీల పరిధిలో 50 మంది మహిళల సభ్యులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. మొదటి విడతగా 15 మంది సభ్యులను ఇతర జిల్లాలకు తీసుకువెళ్లి పాడి ఆవులు గేదెలు కొనుగోలు చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. మన ప్రాంతాల్లో అయితే పాడి దిగుబడి తక్కువగా ఉంటుందని భావించి తూర్పుగోదావరి, తుని ప్రాంతాల్లో పాడి ఆవులు గేదెలను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల పాల దిగుబడి అధికంగా ఉండటమే కాకుండా ఆ మహిళా సభ్యులకు జీవనోపాధి మెరుగుపడుతుందన్నారు.

# అంగన్వాడి వర్కర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రాజెక్ట్ నూతన అధ్యక్ష కార్యదర్శులు,కోశాధికారిగా వి.గంగాభవాని,ఎస్.ఈశ్వరి,కె.అమ్మాజీ ఏకగ్రీవంగా ఎన్నిక నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా బి.సత్యవతి,కె.మౌలమ్మ,ఉపాధ్యక్ష,సహాయ కార్య దర్శులుగా ఆర్.భవాని,చంద్రకళ,వి.దేవి,కె.మంగ్లీ,కమిటీ సభ్యులుగా ముత్యాలమ్మ, చిలకమ్మ, పార్వతి,రాధిక,ఈశ్వరి,కుమారి,మితులతో పాటుగా 10 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సీఐటీయూ మండల నాయకులు కె.శంకర్ రావు,కె.త్రినాధ్ తెలిపారు,నూతన కార్యవర్గానికి అభినందలు తెలిపారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా నూతన ఉత్తేజంతో పోరాటం చేయాలనిపిలుపునిచ్చారు,నూతన అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ అందరి సహకారంతో మన అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు, ఇందులో అధిక సంఖ్యలో అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు,

